పుట్టపర్తిలో ఆకులు తింటూ నిరసన తెలుపుతున్న కార్మికులు

వాడవాడలా వినాయకుడు..!

◆ జిల్లా అంతటా పండుగ సందడి ◆ బొజ్జగణపయ్యకు దండిగా నీళ్లు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

వాడవాడలా వినాయకుడు వెలిశాడు. నగరాలు..పట్టణాల్లోనే కాదు... పల్లె వాడల్లోనూ వినాయకుడి విగ్రహాలు ఏర్పాటయ్యాయి. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా వినాయక చవిత ఉత్సవ సంబరం నెలకొంది. శనివారం ఉదయం పండుగ కావడంతో రెండు రోజుల ముందు నుంచే ప్రతి వీధిలోనూ వినాయ మంటపాల ఏర్పాటు, డెకరేషన్ల పనుల్లో యువత మునిగి ఉన్నారు. విగ్రహాలను కొనుగోళ్లుగా జోరుగా సాగాయి. పెద్దపెద్ద విగ్రహాలను ట్రాక్టర్లలోనూ, మిని లారీల్లోనూ ఆయా ప్రాంతాలకు తరలిస్తున్న సమయంలో యువత కేరింతలతో తీసుకెళ్లారు. ప్రతి వీధిల్లోనూ మంటపాల ఏర్పాటుతోపాటు వాటికి విద్యుత్ దీపాలు, డీజెలతో అలంకరణలు చేపట్టారు.

వీధుల్లోనే సందడి...ఇళ్లలో మొక్కుబడి పండుగే...

వీధుల్లో అంతటా పండుగ సందడి కనిపిస్తున్నా... ఇళ్లలో మాత్రం బొజ్జగణపయ్య బొజ్జనింపలేని పరిస్థితులు నెలకొన్నాయి. గతేడాది వర్షాభావంతో పంటల్లేవు... ఆదాయం లేకపోవడంతో పండుగ చేసుకోలేకపాయారు. ఈ ఏడాది వర్షాలొచ్చినా సకాలంలో వానలు పడలేదు. కీలకమైన జులైనెలలో వర్షాలేకపోవడంతో 50 శాతం కూడా పంటలు సాగవలేదు. ఆగస్టు రెండవ వారం తరువాత నుంచి అధికంగా వర్షాలు పడ్డాయి. నీరు దండిగా వచ్చినా అదును దాటడంతో ప్రత్యామ్నాయ పంటలతోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది. ఈ ఏడాది రైతుకు ఆదాయం వచ్చే అవకాశం లేకపోవడంతో పండుగ మొక్కుబడిగానే ముగించుకునేందుకు సిద్ధమయ్యారు. మరోవైపు పెరిగిన ఖర్చులు, కలిపి పండుగను ఉన్న కాడికి చేసుకుంటున్నారు. దుకణాల్లో వ్యాపారాలు కూడా తక్కువగానే జరిగాయని వ్యాపారులు వాపోతున్నారు.

డిజెలు...డ్రమ్స్‌కు గిరాకీ

వినాయక చవితి అంటూనే డిజెలు, డ్రమ్స్ గుర్తుకొస్తాయి. జిల్లాలో మూడు రోజులు, ఐదు రోజుల పాటు విగ్రహాలను ఏర్పాటు చేస్తారు. విగ్రహాలు ఏర్పాటు ఉన్నంత వరకు డిజెలు ఉండాల్సిందేనన్నట్టు ఉంది. అదే విధంగా విగ్రహాల నిమజ్జనం రోజు డ్రమ్స్ మోత మోగుతాయి. అందుకోసం డిజె, డ్రమ్స్ అమ్మే దుకాణాలు కిటకిటలాడుతున్నాయి. విద్యుత్ అలంకరణల దుకాణాలు కూడా సందడి నెలకొంది.

నగరంలో ట్రాఫిక్ జామ్

వినాయక చవితి విగ్రహాలు తరలింపు, పండుగ కొనుగోళ్ల కోసం వచ్చిన జనాలతో ప్రధాన వీధులు కిటకిటలాడుతున్నాయి. టవర్ సర్కిల్, బళ్లారి బైపాస్, తాడిపత్రి బస్టాండ్ సర్కిల్‌ల్లో ట్రాఫిక్ జామ్‌అయ్యాయి. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు నెలకొన్నాయి.

స్పందించకుంటే సమ్మె ఉధృతం

◆ తాగునీటి కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి
◆ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. రాంభూపాల్
◆ కొనసాగిన శ్రీరామిరెడ్డి, సత్యసాయి కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

సత్యసాయి తాగునీటి సరఫరా కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. రాంభూపాల్ హెచ్చరించారు. కార్మికులు చేపట్టిన రెండవ రోజు నిరసన దీక్ష కార్యక్రమానికి రాంభూపాల్ ముఖ్యఅతిథిగా హాజరైన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 నెలలుగా వేతనాలు ఇవ్వకుంటే కార్మికులు ఏం తిని బతకాలని ప్రశ్నించారు. నీటి సరఫరా లేకుంటే ప్రజలు చాలా ఇబ్బందులు పడతారని అన్నారు. ఇది గుర్తించి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. బకాయి వేతనాలను, పిఎఫ్, ఇఎస్ఐ చెల్లించాలన్నారు. కార్మికులు తప్పని పరిస్థితులలో సమ్మెలోకి దిగారన్నారు. వారికి న్యాయం జరిగే వరకు పోరాటాలు సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అధికారులు ప్రభుత్వానికి నివేదికను పంపామని చెప్పడం కాదని కార్మికులు ప్రజలు ఇబ్బందులు గుర్తించాలని అన్నారు. ఇప్పటికే పలుమార్లు సత్యసాయి, శ్రీరామ్ రెడ్డి తాగునీటి సరఫరా కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చామన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్మికుల నిరసనకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపాలన్నారు. అంతకుముందు కార్మికులు గడ్డి, ఆకులు తింటూ వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ నిరసన దీక్షకు మున్సిపాలిటీ కార్మికులు, ఆర్టీసీ కార్మికులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్ వెంకటేష్, నాయకులు లక్ష్మీనారాయణ, పైపల్లి గంగాధర్, పెడపల్లి బాబా తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ టౌన్ : సత్యసాయి, శ్రీరామిరెడ్డి వాటర్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింప చేయాలని సిఐటియు నాయకులు కోరారు.ఈ మేరకు ఆసంఘం నాయకులు శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 700 మంది సత్యసాయి వాటర్ వర్క్ కార్మికులకు 6 నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు. వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి వాటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగేంద్ర, ఎల్లప్ప, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

హిందూపురం : ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా శ్రీరామి రెడ్డి వాటర్ సప్లై స్కీంలో పని చేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలను విడుదల చేసే వరకు సమ్మె విరమించే ప్రశక్తే లేదని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్ పి శ్రీనివాసులు అన్నారు. ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తు శుక్రవారం శ్రీ సత్య సాయి, శ్రీరామ్ రెడ్డి తాగునీటి సరఫరా కార్మికులు ఆర్‌డబ్ల్యు ఎస్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. వీరి ఆందోళనకు సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్ పి శ్రీనివాసులు, నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బకాయి వేతనాల కోసం ప్రతిసారి సమ్మె చేయాల్సిన దుస్థితి ఉంది అన్నారు. ఇచ్చే వేతనాలు సకాలంలో ఇవ్వక పోతే కార్మిక కుటుంబాలు ఎలా జీవనం చేయాలని ప్రశ్నించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ తో నాయకులు చర్చలు జరిపితే నెల రోజులు గడువు కోరడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో నిరవధిక సమ్మెలోకి వెళ్లాల్సివస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు విఆర్. రాము, శ్రీరాంరెడ్డి తాగునీటి సరఫరా యూనియన్ అధ్యక్షులు సోమశేఖర్, ఆర్గనైజర్ సెక్రెటరీ గిరీష్, కార్మికులు బాలకృష్ణ, అనిల్, హనుమంతు, జగదీష్, శివ, మంజు, హనుమంత రాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న కార్మికులు



జేసీబీతో కంపలు తొలగిస్తున్న దృశ్యం

ముళ్ల కంపలు తొలగింపు

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం-పెనుకొండ ప్రధాన రహదారికొట్నూరు చెరువు కట్టకు ఇరు వైపులా పెరిగిన ముళ్లకంపలను స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ తన సొంత నిధులతో శుక్రవారం ప్రత్యేక జెసిబిని ఏర్పాటు చేయించి తొలగించారు. దీంతో కొట్నూరు ప్రాంత వాసులు బాలకృష్ణకు కృతజ్ఞతులు తెలిపారు.

10న జాబ్‌మేళా

ప్రజా శక్తి బుక్కపట్నం

రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్, జిల్లా నైపుణ్యా అభివృద్ధి అధికారి అబ్దుల్ ఖయ్యూం తెలిపారు. ఈ జాబ్ మేళాకు ఐదు కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, పీజీ పూర్తి చేసిన 18 నుంచి 35 సంవత్సరాల లోపు యువతీ యువకులు జాబ్ మేళాలో పాల్గొనవచ్చని చెప్పారు. మరిన్ని వివరాలకు7981541994 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

హిందూపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో జిల్లాలో వున్న నిరుద్యోగ యువతీ యువకులు కోసం ఈ నెల 10న పట్టణంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ హరీష్ బాబు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జాబ్ మేళాకు 4 కంపెనీల ప్రతి నిధులు హాజరవుతారన్నారు. అసక్తి గల వారు బయో డేటాతో పాటు ఆధార్ కార్డ్, విద్యార్హత పత్రాలు తీసుకొని ఉదయం తొమ్మిది గంటలకి హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాల కోసం జిల్లా నైపుణ్యా అధికారి ఎస్. అబ్దుల్ ఖాయ్యుం 9966682246 నెంబరుకు సంప్రదించాలన్నారు.

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే కాలవ

ప్రజాశక్తి-పెనుకొండ

రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితను రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శుక్రవారం పెనుకొండలో కలిశారు. అనంతరం ఇరువురు పలు రాజకీయ అంశాలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు మాధవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే కాలవ

టిడిపి హయాంలోనే బీసీ గురుకులాల అభివృద్ధి

రాష్ట్ర బీసీసంక్షేమ, చేనేత,జౌళి శాఖ మంత్రి సవిత

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి సవిత

ప్రజాశక్తి-పెనుకొండ

బీసీ గురుకులాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర బీసీసంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు. శుక్రవారం పెనుకొండలోని రాంపురంలో ఎంజేపీ బాలిక రెసిడెన్షియల్ స్కూల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు వసతితో కూడిన ఉన్నత విద్య అందించాలన్న ఉద్దేశంతో ఎన్టీ రామారావు సంక్షేమ హాస్టళ్లను ప్రారంభించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతమున్న రెసిడెన్షియల్ స్కూళ్లన్నీ టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే ఏర్పడినేవనని అన్నారు. టీడీపీ ప్రభుత్వాల ముందు చూపు వల్ల నేడు ఎందరో బీసీ విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. ఉమ్మడి అనంతపురం, కర్నూలులో బీసీల సంఖ్య ఎక్కువగా ఉందని, విద్యార్థుల సౌలభ్యం కోసం మరో రెసిడెన్షియల్ స్కూల్ అవసరమని సీఎం చంద్రబాబును కోరామని అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా మరో ఆలోచన లేకుండా చంద్రబాబు పెనుకొండ నియోజక వర్గానికి బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ను మంజూరు చేశారన్నారు. గడిచిన అయిదేళ్లలో జగన్ రెడ్డి అసమర్థ పాలనతో బీసీ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులతో నలిగిపోయారని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. చిన్న చిన్న మరమ్మతులకు సైతం నిధులు మంజూరు చేయలేదన్నారు. దీంతో బీసీ రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థుల జీవితాలు నరక ప్రాయంగా మారాయన్నారు. తమ ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు చేసి, నిర్మించిన రెసిడెన్షియల్ హాస్టళ్ల భవనాలు 80 నుంచి 90 శాతం పూర్తయ్యాయని, వాటిని కూడా పూర్తి చేయలేని అసమర్థుడు జగన్ అని తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే రాంపురం రెసిడెన్షియల్ స్కూల్లో బోధన ప్రారంభిస్తున్నామని, ఇప్పటికే అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని మంత్రి సవిత వెల్లడించారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి సొంత భవనం సిద్ధం చేస్తామని తెలిపారు. కృష్ణ మోహన్ , రాజేంద్ర రెడ్డి స్కూల్ కన్వీనర్ రమాదేవి, కో కన్వీనర్ సాగర్ ప్రిన్సిపల్ జమున, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి - చెన్నేకొత్తపల్లి

వర్షాభావంతో వేరుశనగ పంట సాగు చేసుకోని రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ప్రభుత్వం 80శాతం సబ్సిడీతో విత్తనం అందిస్తున్నట్లు తెలిపారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో విత్తన పంపిణీని ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీపై ప్రత్యామ్నాయ పంటల సాగు కోసం విత్తనం అందిస్తోందన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతులకు ఉలవలు, పెసలు, జొన్నలు, అలసందలు 80శాతం సబ్సిడీపై ఇస్తోందన్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలోని 13 రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రతి పంచాయితీలోను విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ప్రత్యామ్నాయ విత్తనాలు అందజేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

వరద సహాయక చర్యల్లో 'పురం' మున్సిపల్ యంత్రాంగం

ప్రజాశక్తి-హిందూపురం

విజయవాడలో ఇటీవల సంభవించిన వరదల విపత్తులో నివారణ చర్యల్లో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు హిందూపురం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి నేతృత్వంలో 100 మంది పైగా మున్సిపల్ కార్మికులు, సిబ్బందితో విజయవాడలో గత 3 రోజులు నుండి విస్తత సేవలను అందిస్తున్నారు. శుక్రవారం విజయవాడలోని అయోధ్యనగర్‌లో సేవలం దించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతు పూర్తిస్థాయిలో వీధులు, నివాసాలు శుభ్ర పరచడానికి మూడు, నాలుగు రోజులు సమయం పడుతుందని అన్నారు. హిందూపురం మున్సిపల్ సిబ్బంది విజయవాడ వరద బీభత్సంలో శక్తివంచన లేకుండా విధులు నిర్వర్తిస్తుండడం సంతృప్తినిస్తుందన్నారు.

కార్మికులు చేస్తున్న పనులను పర్యవేక్షిస్తున్న పురం కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

పాఠశాలలో మట్టి విగ్రహాలను తయారు చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి-హిందూపురం

వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కోసం అందరం మట్టి గణపతి విగ్రహాలను పూజిద్దామని పాంచజన్య పాఠశాల అధ్యక్షులు శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం పాఠశాలలో వినాయక చవితిని పురస్కరించుకుని విద్యార్థులు పాఠశాలలో సిద్ధం చేసిన మట్టి వినాయక విగ్రహాలనుఉపాధ్యాయులకు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు పాంచ జన్య శ్రీనివాసులు, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ స్మిత మాట్లాడుతు రంగు రంగుల ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తో చేసినా విగ్రహాలు పర్యావరణానికి ఎంతో నష్టం అన్నారు. మట్టి విగ్రహాలు వినియోగించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నంద కుమార్, హెచ్ఎం గాయత్రి, ఎఒ భాస్కర్, సుపరిటెండెంట్ విజయేంద్ర, ఎహెచ్ఎం లు శశికళ, షేక్ అబ్దుల్ రజాక్, సతీష్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా చౌడేశ్వరి కాలనీలో ఉన్నా ఎంపీ యూపీ స్కూల్ లో విద్యార్థులు మట్టితో వినాయక ప్రతిమలను తయారు చేసి విద్యార్థులు ఉపాధ్యాయులకు అందించారు. ఈ కారక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు ప్రేమలత, లక్ష్మీదేవి, మక్తర్, కృష్ణారావు, ప్రభాకర్, వసుధ, ధనలక్ష్మి, అంజన మూర్తి, ఫామిదా, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్ : పర్యావరణ పరి రక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ట చేయాలని టిడిపి మాజీ ఎస్సి సెల్ అధ్యక్షులు దార పోతులయ్య కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ధర్మవరం రూరల్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి మట్టి వినాయక విగ్రహాలు సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరేంద్ర, నాయకులు వేణు గోపాల్ రెడ్డి, చంద్రాయుడు, నాగరాజు, ఇస్మాయిల్, మల్లికార్జున, గిరిరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలి

కలెక్టర్ టిఎస్.చేతన్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

వికసిత్ ఆంధ్ర 2047కు అనుగుణంగా ప్రణాళికను సిద్ధం చేయాలని కలెక్టర్ టిఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. వికసిత్ ఆంధ్ర 2047 కు సంబంధించి యాక్షన్ ప్లాన్ పై జిల్లా అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు సిపిఒ విజయ్ కుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న ఏడాదికి 15 శాతం వృద్ధి సాధించే దిశగా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. అన్ని ప్రాథమిక రంగాల్లో అభివృద్ధికి 100 రోజులు ప్రకారం ఏడాదికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో పారిశ్రామిక రంగాలకు సంబంధించి సాధించిన విజయాలను కేస్ స్టడీ రూపంలో డాక్యుమెంట్లను తయారు చేయాలని హెచ్ఒడిలను ఆదేశించారు. పండ్ల తోటలపై యాక్షన్ ప్లాన్ వచ్చే బుధవారం సమావేశంలో కేస్ స్టడీ డాక్యుమెంట్ సమర్పించాలన్నారు. జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 41, యు పి హెచ్ సి 18, మొత్తం 59 ఉన్నాయన్నారు. ఆరోగ్యకేంద్రాలో ఒపి శాతం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా ఎంతమంది యువతకు ఉద్యోగాలు కల్పించారన్న దానిపై నివేదికలు అందజేయాలన్నారు. సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, సిరికల్చర్ అధికారి పద్మమ్మ, సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్, మోహన్ రామ్, హౌసింగ్ శాఖ అధికారి వెంకటరమణ, డిఎంహెచ్ఒ మంజువాణి, డిఆర్‌డిఎ పీడీ నర్సయ్య, పరిశ్రమల శాఖ అధికారి చాంద్‌భాషా తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఎంపీకి సన్మానం

ప్రజాశక్తి -పెనుకొండ టౌన్

హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె. పార్థసారథిని నియోజకవర్గంలోని ఉప్పర సామాజికవర్గం వారు శుక్రవారం ఘనంగా సన్మానించారు. సోమందేపల్లి మండల కేంద్రంలో ఉప్పర/సగర కళ్యాణ మండపం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఈసందర్భంగా వారు ఎంపీని కోరారు. ఉప్పర/సగర సంఘానికి తన నిధుల నుంచి కోటి రూపాయలు మంజూరు చేస్తామని ఎంపీ హామీ ఇవ్వటంతో ఉప్పర/సగర కుల సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పర/సగర పెనుకొండ నియోజకవర్గ నాయకులు గోపాల్, శేఖర్, రామచంద్రప్ప, నల్లప్ప, గంగప్ప, ఆదినారాయణప్ప, నాగప్ప, కొల్లప్ప, కొండప్ప, కుళ్లాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - చెన్నేకొత్తపల్లి

మండలంలోని మేడాపురం గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి చిన్న వెంకటేష్ కూతురు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వి అనిత తను చదివిన పాఠశాలలోని 54మంది విద్యార్థులకు విద్యాసామగ్రిని అందజేవారు. పుస్తకాలు, పెన్నులు, నోటు పుస్తకాలు అందజేశారు.

ఎంపీని కలిసిన కమిషనర్

ప్రజాశక్తి -పెనుకొండ టౌన్

హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథిని పెనుకొండ నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాసులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు మేనేజర్ లక్ష్మీనారాయణ, ఆర్ఐ. రవి, ఎడి శివ శంకర్ నాయక్ తదితరులు ఎంపీని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

అర్హులకు ఇళ్ల స్థలాలివ్వండి

ప్రజాశక్తి - ఓబుళదేవర చెరువు

మండల పరిధిలోని ఇనగలూరు గ్రామపంచాయతీలో రెండు సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని జీవిస్తున్న ఉన్న నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సిపిఐ నాయకులు కోరారు. ఈ మేరకు వారు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ రంగనాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, చలపతి, రత్నాబాయ్, సుధాకర్, రమణ, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పశువైద్యశిబిరం

ప్రజాశక్తి - చిలమత్తూరు

మండల కేంద్రంలోని పశువైద్యశాలలో కత్రిమ గర్భధారణపై ప్రత్యేక శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించిన ఉమ్మడి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మాట్లాడుతూ పాడి రైతులు ఎక్కువగా పేయ దూడల వైపు మొగ్గుచూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి జయకుమార్ రెడ్డి, వీఏ సురేష్ బాబు, ఎహెచ్ఎలు, జీఎంలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE: PUTTAPARTHY
OS :207/2022

Between:
D.Sai Kishore and another ...**Plaintiff.**
And
D.Ramana Reddy a.nd others
...**Defendants**

SUMMONS TO DEFENDANTS NO D2,D3,D4,D7,D8,D9,D11,D12 AND D16

TO:
D2:Krishnaveni w/o D.Chennareddy, RIO D.No: 1-190, Vijaya Nagar Colony, Near R.D.T.School, Kothacheruvu town, Sri Sathya Sai District.
D3: D.Lalitha w/o T.N. Raveendra Reddy, Jalipigaripalli village, H/o Somanathapur Village, Chickbalapur Dist, Karnataka State. pin code:561212
D4: D.Madhushudha Reddy, S/o D.Chennareddy, R/O D.No181/2-3, Prakruthi, 6th G cross, Maruthi Maydos, Kaggadasapura, Bangalore North, c.v.raman Nagar, Bangalore, Karnataka State. 5600093
D7:D.Narayana Reddy S/o Late Venkatramudu, R/O Plot No: 201A, Rajahamsa Palace, Shirdi Nagar, Ananthapuram Town and District.
D8: D.Raveendra Reddy S/o D.Narayana Reddy, R/O Door No: 87/1377-11, Seshadri Nagar, Nandyala Check Post, Kurnool District.
D9:D.Jaya Prakash Reddy S/o D.Narayana Reddy, R/O Plot .no: 501, Venkatareddy Hights Apartments, Gowthaminagar, Nandyala Check Post, Kurnool District
D11:D. Leelavathi W/o Late D. Kesava reddy, R/O Door.no: 18-1-750, Venugopal Nagar, Ananthapuram Town and District
D12:D. Annoop Kumar S/o D.Kesava Reddy, R/O Door.no: 18-1-750, Venugopai Nagar, Ananthapuram Town and District.
D16 : Apacharala.Sudheer Reddy S/o Late A. Narayana Reddy, R/O Door No:31, Jeevanadhi Samskar, 1579/159, and 160, Virupaksha Pura, kodigehalli, Bangalore North, Vidhyaranya pura, Bangalore, Karantaka State.

Where as the plaintiffs as filed the original suit no:207/2022 for partition and separate possession of plaint schedule property against you and you are hired by summoned to appear before this Hon'ble court in person or by pleader 12-9-2024 at 10:30 Am to answer the same. failing which the matter will be disposed off exparty.

Hearing date:12-9-2024

(BY ORDER OF THE COURT)
ADDRESS OF SERVICE OF PLAINTIFFS
M.Sreenivasulu, G.Sarath Babu, N.Sreenivasuiu, Advocates, Puttaparthy

కళాశాల ఉన్నతికి మరింత కృషి

సమావేశంలో మాట్లాడుతున్న న్యాక్ పీర్ టీమ్ చైర్మన్ మాజీ ఉపకులపతి మృణాళిని

ప్రజాశక్తి-హిందూపురం

కళాశాల ఉన్నతికి సిబ్బంది సమన్వయంతో మరింత అంకితభావంతో కృషి చేయాలని న్యాక్ పీర్ కమిటీ సభ్యులు సూచించారు. స్థానిక ఎన్ఎస్‌పిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రెండు రోజులుగా కొనసాగిన న్యాక్ పీర్ టీమ్ సందర్శన శుక్రవారంతో ముగిసింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశానికి న్యాక్ పీర్ టీమ్ చైర్మన్, మహారాష్ట్రలోని షోలాపూర్ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి మృణాళిని, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల, విద్యార్థినుల అభ్యున్నతికి గత ఐదు సంవత్సరాల కాలానికి కళాశాల సిబ్బంది తయారు చేసిన వివిధ రికార్డులు, సిబ్బంది పనితీరు, విద్యార్థినుల ప్రతి స్పందన తదితర అంశాలపై పరిశీలించిన అంశాలను న్యాక్ ముఖ్య కార్యాలయానికి నివేదిస్తామన్నారు. వాటి ఆధారంగా కళాశాల గ్రేడింగ్ నిర్ణయించబడుతుందని న్యాక్ పీర్ కమిటీ చైర్మన్ మృణాళిని తెలిపారు. కళాశాల సిబ్బంది అంకితభావం, వివిధ రూపాల్లో విద్యార్థినులు ప్రదర్శించిన సృజనాత్మకత అభినందనీయమన్నారు. న్యాక్ పీర్ టీమ్ మెంబెర్ కోఆర్డినేటర్ గా వ్యవహరించిన కర్ణాటక రాష్ట్ర బెల్గావిలోని రాణి చెన్నమ్మ విశ్వవిద్యాలయపు ప్రొఫెసర్ కమలాక్షి, న్యాక్ పీర్ టీమ్ మెంబెర్గా వ్యవహరించిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఆగ్రాలో వున్న పి.జి. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ యశోధర శర్మ మాట్లాడుతూ అతి తక్కువ ఆవరణంలో నెలకొన్న కళాశాల అద్భుత విజయాలు సాధించడంపై సంతృప్తి చెందామన్నారు. పలు అంశాలకు సంబంధించిన కమిటీ రిపోర్ట్ ని ప్రిన్సిపల్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐ.క్యూ.ఏ.సి, సమన్వయకర్త శ్రీలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ వెంకటేసులు, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన వైసిపి సర్పంచులు

ప్రజాశక్తి-పెనుకొండ

పెనుకొండ మండలానికి చెందిన వైసిపి సర్పంచులు శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితతో బేటీ అయ్యారు. పంచాయతీలకు సంబంధించిన నిధులు మంజూరుచేయాలని మంత్రికి విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. సర్పంచుల నిధులను పక్కదారి పట్టించిందని పంచాయతీ లకు రావాల్సిన నిధులు నేరుగా పంచాయతీలకే ఇస్తామని అని అన్నారు. పంచాయతీల అభివృద్దే ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నాగమూర్తి, అశ్వర్ధనారాయణ, శ్రీనివాసులు, మాజీ జడ్పిటిసి నారాయణస్వామి, త్రివేంద్ర, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కదిరివాసికి భారత సేవారత్న అవార్డు

ప్రజాశక్తి - కదిరి టౌన్

పాముదుర్తి రజీవుల్లా ఖాన్

కదిరి పట్టణానికి చెందిన అల్ షిఫా– న్యూరో థెరపి, అక్యుపంచర్ ఎమ్‌డీ, సీనియర్ అడ్వాన్స్ న్యూరో థెరపి హెల్త్ కన్సల్టెంట్ పాముదుర్తి రజిఉల్లా ఖాన్ భారత సేవా రత్న అవార్డుకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బెంగళూరులోని సోమలరాజు ఫౌండేషన్ 12 వ వార్షికోత్సవం సందర్భంగా, సెప్టెంబర్ 14న బెంగళూరులో నిర్వహించే జాతీయ అవార్డుల ప్రధానోత్సవంలో తనకు అవార్డు ప్రదానం చేయనున్నారని చెప్పారు. సామాజిక సేవలో విశేష కృషి చేసిన స్వచ్ఛంద సేవకులకు, సమాజానికి సేవ చేసిన వారిని గుర్తించి వారికి అవార్డులు ప్రదానం చేయనున్నారని తెలిపారు. తన సేవలను గుర్తించి భారత సేవా రత్న అవార్డు కు ఎన్నిక చేసిన సోమలరాజు ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్లాస్టిక్ నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి -పెనుకొండ టౌన్

ప్లాస్టిక్ సంచులు అందజేస్తున్న నాయకులు

మండలంలోని గోనిపేట గ్రామంలోని ప్రాథమిక పాఠ శాలలో పర్యావరణ సబ్ కమిటీ (జనవిజ్ఞాన వేదిక) ఆధ్వర్యంలో హెచ్ఎం వెంకటనాయక్ అధ్యక్షతన ప్లాస్టిక్ నియంత్రణ పై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెవివి జిల్లా కార్యదర్శి హరి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వల్ల పర్యావరణానికి నష్టం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ వాడటం వలన, క్యాన్సర్ వ్యాధి బారిన పడే ప్రమాదం ఉదన్నారు. అనంతరం గ్రామస్తులకు క్లాత్ బాగ్స్ (గుడ్డ సంచులు) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ అనిల్, జెవివి జోన్ కమిటీ సభ్యులు ఆటో బాబా, రైతులు అశ్వర్థ రెడ్డి, తిప్పన్న, మహిళలు పాల్గొన్నారు.

కదిరిలో వినాయక చవితి సందడి

ప్రజాశక్తి - కదిరి టౌన్

వినాయక చవితి పర్వదినం సందర్భంగా పట్టణం శుక్రవారం ఎత్తున సందడి వాతావరణం నెలకొంది. తెలుగు పండుగ సందర్భంగా శుక్రవారం పూజా సామాగ్రి, దుస్తులు వినాయక ప్రతిమలు కొనుగోలు చేసేందుకు ప్రజలు దుకాణాల వద్ద పెద్దఎత్తున కన్పించారు. పట్టణంతో పాటు పరిసర మండలాల గ్రామాల ప్రజలు సైతం పట్టణానికి చేరుకొని పూజా సామాగ్రిని కొనుగోలు చేశారు. పెద్ద పెద్ద వినాయక విగ్రహ ప్రతిమలను కొనుగోలు చేసి గ్రామాలకు తరలించారు. అలాగే పట్టణవాసులు ఇళ్లలో పూజల నిర్వహించుకునేందుకు చిన్నచిన్న వినాయక విగ్రహ ప్రతిమలను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపారు. పట్టణంలోని దేవలం బజార్, చౌక్, జీవి మాని కూడలి వేమారెడ్డి సర్కిల్ తో పాటు పలు కూడళ్ళ లో పట్టణ, గ్రామీణ ప్రజలతో ట్రాఫిక్ స్తంభించింది. పలువురు రాజకీయ పార్టీ నాయకులు గ్రామాలకు చెందిన ప్రజలకు వినాయక విగ్రహ ప్రతిమలను కొనుగోలు చేసేందుకు ఆర్థిక సాయం అందజేశారు.

వినాయక విగ్రహాన్ని వాహనంలో తరలిస్తున్న దృశ్యం

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

గ్రామాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం

ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

ప్రజాశక్తి - మడకశిర

నియోజకవర్గంలోనిప్రతి కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేసి చీకటి లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఆయా మండలాల ఎంపీడీవోలను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని ఆర్అండ్‌బి విశ్రాంతి భవనంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించి సమస్యలపై చర్చించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీధి దీపాలతో పాటు ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. పంచాయతీ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి -పెనుకొండ టౌన్

పట్టణంలోని శ్రీసత్యసాయి జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ గంగాధర్ ఆధ్వర్యంలో జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన కళాశాల ఏవో కేశవయ్య, ప్రిన్సిపాల్ గంగాధర్ మాట్లాడుతు విద్యార్థులకు విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ప్రథమ సంవత్సరం పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీమంత్రి రామచంద్రారెడ్డి జయంతి

ప్రజాశక్తి-పెనుకొండ

మాజీ మంత్రి ఎస్.రామచంద్రారెడ్డి జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పెనుకొండ మండలం కొండంపల్లి గ్రామంలో ఆయన కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసిరాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి భర్త వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసిలు శ్రీనివాసులు, చిన్నప్పయ్య, పట్టణ పార్టీ కన్వీనర్ శ్రీరాములు, మండల కన్వీనర్ సిద్దయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పరిగి : మాజీ మంత్రి రామచంద్రా రెడ్డి జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పరిగి మండల టిడిపి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. నియోజకవర్గానికి ఆయన చేసిన సేవలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నాగభూషణం వడ్డెర చంద్ర, గంగాధర్, బూత్ ఇంచార్జ్ నారాయణస్వామి,రాము పలువురు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి పట్టణంలో జరగబోయే వినాయక చవితి వేడుకలను అన్ని శాఖల సమన్వయంతో దిగ్విజయం చేద్దామని ఆర్డీవో వంశీకృష్ణ డిఎస్‌పి శ్రీలత తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కదిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయము లో ఆర్డీవో అధ్యక్షతన కదిరి రెవెన్యూ డివిజనల్ పరిధి లోని సంబందిత శాఖల అధికారులతో వినాయక చవితి ఉత్సవాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు నిమజ్జనం వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రజలు ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తచెరువు: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వినాయక చవితి పండుగ సందర్భంగా విగ్రహాలు ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని తహశీల్దార్ నాగరాజు, సిఐ ఇందిర తెలిపారు. కొత్త చెరువులోని సత్యసాయి భజన మందిరంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వారు కమిటీలు ఏర్పాటు చేసుకుని దరఖాస్తులు చేసుకోవాలన్నారు నిమజ్జనం పూర్తి అయ్యే అంతవరకు ఏవైనా సంఘటనలు జరిగితే వాటికి వారే బాధ్యత వహించాలన్నారు. పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వీఆర్వోలు వేణు, శ్రీనివాసులు, పోలీసులు ఉదయ్, హర్ష ,భాస్కర్ ,గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం :వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునేవారు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని పుట్టపర్తి రూరల్ సీఐ సురేష్ కోరారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండపాలు ఏర్పాటు చేసేవారు పోలీసుల నియమ నిబంధనలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐలు మస్తాన్, రమణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

లారీ ఢీకొని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-పెనుకొండ

రోడ్డు పై నడుచుకుంటు వెళ్లుతున్న వృద్ధుడిని లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో వృద్ధుడు శివరామిరెడ్డి (60) అక్కడికక్కడే మృతిచెందాడు. పెనుకొండ జాతీయ రహదారిపై జరిగిన ఈ ప్రమాదానికి సంబందించి పోలీసులు తెలిపిన వివరాలు.. కర్నాటక రాష్ట్రం పావగడకు చెందిన శివరామిరెడ్డి(60) సోమందేపల్లి మండలం పందిపర్తిలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లేందుకు పెనుకొండ సమీపంలోని 44వ జాతీయ రహదారి వై జంక్షన్ వద్ద నిలబడి ఉన్నాడు. బెంగళూరు నుండి హైదరాబాద్ కు వెళ్తున్న లారీ వేగంగా వచ్చి శివరామిరెడ్డిని ఢీకొంది. దీంతో శివరామిరెడ్డి తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఒక కొడుకు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని లారీ డ్రైవర్ గోపిని ఆదుపులోకి తీసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

కేరళకు తరలిస్తున్న పశువులు పట్టివేత

ప్రజా శక్తి-గోరంట్ల రూరల్

కర్నాటక రాష్ట్రం నుంచి గుడిబండ, గోరంట్ల మీదుగా పశువులను కేరళకు తరలిస్తున్న కంటైనర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సిఐ శేఖర్ తెలిపారు.కంటైనర్ లో పశువులను గోరంట్ల మీదుగా తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో మండల పరిధిలో రెడ్డి చెరువు కట్ట వద్ద వాహనాన్ని ఆపి స్వాధీనం చేసుకున్నామన్నారు. పశువులను తరలిస్తున్న మంజునాథ్, కేరళకు చెందిన డ్రైవర్ యాసిన్‌పై కేసు నమోదు చేసి పశువులను కర్నాటకలోని తుముకూరు వద్ద ఉన్న గోశాలకు తరిలించామన్నారు.

పాముకాటుతో మహిళ మృతి

ప్రజాశక్తి - రొద్దం

రొద్దం గ్రామానికి చెందిన చంద్రకళ (42) అనే మహిళ పాముకాటుతో మృతిచెందింది. శుక్రవారం గ్రామ సమీపంలోని పొలంలోని కంది పంటలో కలుపు తీయడానికి వెళ్లిన చంద్రకళ పాము కాటుకు గురైంది. రొద్దం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు చంద్రకళను పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు.

వరద బాధితులకు రూ.1.10 లక్షల సాయం

ప్రజాశక్తి-హిందూపురం

వరద బాధితుల సహాయార్థం కోసం హిందూపురం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తరపున శుక్రవారం ఆసంఘం అధ్యక్షుడు డాక్టర్ నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుప్రవీణ్ రూ 1.10లక్షలను ఏపీ తుఫాన్ సహాయ నిధికి డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తమ వంతుగా వరద బాధితులను ఆదుకోవాడానికి సాయం చేశామన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు గోకులంలో సీజనల్ వ్యాధులపై వైద్యాధికారులు అవగాహన కల్పించారు. డ్రైడే ఫ్రైడే ప్రాధాన్యతను వివరించారు. సీజనల్ వ్యాధులపై గోకులం లోని సుబ్బమ్మ నగర్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మంజువాణి సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా యూనిట్ అధికారి డాక్టర్ కెసి. కుళ్లాయప్ప నాయక్, వైద్యాధికారి డాక్టర్ జ్యోత్స్న, సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, ఎఎంఒ లక్ష్మీ నాయక్, ఎస్‌యుఒ రమణయ్య, ఆరోగ్య కార్యకర్తలు అజీజ్ ఖాన్, సుహాసిని, ఆశా కార్యకర్త అమృత తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు ఎస్పీ వినాయక చవితి శుభాకాంక్షలు

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో వినాయక చవితి జరుపుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె సోమవారం విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ విజయాలు చేకూరాలని ఎస్పీ ఆకాంక్షించారు. వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాన్నారు. పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టితో తయారుచేసిన గణపతిని ప్రతి ఒక్కరు పూజించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

మహిళా ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు

ప్రజాశక్తి - కదిరి టౌన్

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవ సంబరాల్లో భాగంగా కదిరి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఈనెల 14న మహిళా ఉపాధ్యాయులకు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కోశాధికారి శ్రీనివాసులు తెలిపారు. మహిళ ఉపాధ్యాయులు ఈ క్రీడా పోటీలలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చెన్నూర్ తాహెర్ వలి ,వైవి సుబ్బారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు యశోద, సుజాత, ఉపాధ్యాయులు రాణి, లక్ష్మీ ప్రసన్న, ప్రత్యూష, ఆయేషా, మానస, అరుణ, సునీత, రమాదేవి, పుష్పావతి, షకీలా, రుక్సానా, సృజన, అనురాధ, మధుసూదన్, భార్గవ, సంతోష్ ,ఆజం భాష, హనీఫ్, నిత్యానంద రెడ్డి, రాంప్రసాద్ నాయక్ పాల్గొన్నారు.

విద్యాసామగ్రి అందజేత

ముదిగుబ్బ : మండల కేంద్రంలోని వడ్డిపేట ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు వడ్డెర్ల సంఘం మండల అధ్యక్షుడు కేతన వెంకటపతి విద్యాసామగ్రిని అందజేశారు. 50మంది విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు కేతన ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, సూరి పాఠశాల ఉపాధ్యాయులు నరసింహులు, వెంకటనాయుడు, రామాంజనేయులు, అల్లిపీరా తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

ప్రజాశక్తి - ముదిగుబ్బ

సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఎంపిపి గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ మండంలోని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా సభ్యులు తమ సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఆ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపిపి ఆదేశించారు. ఈసందర్భంగా మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు వరదబాధితులకు తమ వంతు సాయంగా విరాళం అందజేశారు. వరద బాధితులకు సహాయ నిధికి రూ. 56,300లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి - మడకశిర రూరల్

పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని మండల పరిధిలోని రేకలకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం గిరిజ కోరారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న అనుశ్రీ పుట్టినరోజు శుక్రవారం పాఠశాలలో ఉపాధ్యాయులు తోటి విద్యార్థులతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా అనుశ్రీ తల్లిదండ్రులు విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దత్తాత్రేయ వేదాచలం, మహా లింగప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్‌గా కొండా వెంకటేష్

ప్రజాశక్తి-సోమందేపల్లి

కొండా వెంకటేష్

భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు అనుబంధం) భవన నిర్మాణ కార్మికసంఘం నియోజకవర్గ కన్వీనర్ గా సోమందేపల్లి గ్రామానికి చెందిన కొండా వెంకటేశను ఎన్నుకున్నట్లు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీని విస్మరిస్తే కార్మికులను ఐక్యం చేసి రాబోయే రోజుల్లో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్, గోపాల్, ప్రదీప్, బాబా, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి, నైపుణ్యాభివృద్ధి సాధించేలా శిక్షణ

- విద్యార్థులు, అధ్యాపకులు పరిశోధనల వైపు అడుగులు వేసేలా ప్రోత్సాహం
- మేనేజ్ మెంట్ విద్యలో రెండు నూతన యూజీ కోర్సులు

జెఎన్‌టియు ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శన రావు

వార్త 4లో

ప్రజాశక్తి

తెలుగు దినపత్రిక

44వ వార్షికోత్సవ ప్రత్యేక అనుబంధం

అనంతపురం

12 పేజీలు | శనివారం | 07-09-2024

"కర్నాటక ప్రభుత్వం నిర్మించదలచిన అప్పర్ భద్ర ప్రాజెక్ట్ రాయలసీమ జిల్లాలకు మరణశాసనం లాంటిది. దీని వల్ల కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై స్పందించి అప్పర్‌భద్ర నిర్మాణాన్ని ఆపించేలా కేంద్రంతో మాట్లాడాలి. లేకుంటే రాయలసీమ మరింత తీవ్రంగా నష్టపోతుందని పలువురు పేర్కొన్నారు. ఇప్పటికే దీనిపై ప్రజాప్రతినిధులు స్పందించాలని కోరారు.

అప్పర్ భద్ర నిర్మాణం
రాయలసీమ జిల్లాలకు మరణశాసనం..!

ప్రజాశక్తి-అనంతపురం

కృష్ణా, తుంగభద్ర నీటి లభ్యతపై ఆధారపడ్డ శ్రీశైలం ప్రాజెక్టు రాయలసీమ జిల్లాలకు జీవనాడి. ఎగువ రాష్ట్రమైన కర్ణాటక ప్రభుత్వం నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ వల్ల దిగువరాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లోకి తుంగభద్ర నీరు వచ్చే అవకాశం లేకుండా పోతుంది. నీటి లభ్యత తగ్గిపోవటం వలన కేవలం కష్ణానది నీటి పైన మాత్రమే శ్రీశైలం ప్రాజెక్టు ఆధారపడాల్సి వస్తోంది. తద్వార శ్రీశైలం ప్రాజెక్టు నీటి లభ్యత తగ్గిపోయి కేసీ కెనాల్ నిరుపయోగంగా మారిపోతుంది. కర్నూలు, కడప జిల్లాలో కేసీ కెనాల్ పైన ఆధారపడ్డ లక్షలాది ఎకరాల ఆయకట్టు రైతులు తాగునీరు లేక వేల గ్రామాల ప్రజలు అన్యాయానికి గురయ్యే అవకాశం ఉంది. అదేసమయంలో అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయితే తుంగభద్ర నీరు శ్రీశైలం ప్రాజెక్టుకు చేరుకునే అవకాశం లేదు. దీంతో కేవలం కృష్ణా నది నీటి పైన మాత్రమే మనుగడ కొనసాగించే పరిస్థితుల్లోకి శ్రీశైలం ప్రాజెక్టు నెట్టివేయబడుతుంది. తద్వారా హంద్రీనీవా ఎత్తిపోతల పథకం నిర్వీర్యం అయ్యే ప్రమాదం పొంచి ఉంది. దీంతో అనంతపురం, చిత్తూరు జిల్లాలోనీ ఆయకట్టు రైతులు, ప్రజలు తాగు, సాగునీరు లేక కష్టాలు పడాల్సి వస్తుంది. శ్రీశైలం ప్రాజెక్ట్‌లో నీటి లభ్యత తగ్గిపోవటం వల్ల శ్రీశైలం విద్యుత్ కేంద్రం కూడా నిర్వీర్యం అయ్యే ప్రమాదం పొంచి ఉంది.

అప్పర్‌భద్రతో సీమకు నష్టం

కర్నూలు జిల్లాలోనీ సుంకేసుల ప్రాజెక్ట్‌లో నీటిలభ్యత తగ్గిపోయి కర్నూలు జిల్లాలో నిర్మించ తలపెట్టిన గుండ్రెవుల ప్రాజెక్ట్ నిర్మాణం నిర్వీర్యం అవుతుంది. ఎగువ రాష్ట్రమైన అప్పర్ భద్ర ప్రాజెక్ట్ వల్ల దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాయలసీమ జిల్లాలు

అయిన కర్నూలు, కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాల రైతులు, ప్రజలు తీవ్రమైన అన్యాయానికి గురయ్యే అవకాశం ఉంది. రాయలసీమకు మరణ శాసనం అయినటువంటి అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ ను అడ్డుకోవాల్సిన బాధ్యత అందరు ప్రజాప్రతినిధులపై ఉంది. రాయలసీమకు అన్యాయం జరుగుతుందని తెలిసినా కూడా అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణపై అటు కేంద్ర ప్రభుత్వం దగ్గరకానీ, ఇటు కర్నాటక ప్రభుత్వం దగ్గరకానీ నాటి పాలకులు అభ్యంతరం వ్యక్తం చేయకపోవడంపై విమర్శలు వ్యక్తం అయ్యాయి. దుర్మార్గం. అప్పర్ భద్ర ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకొలేక పోవటం విచారకరం. ఇప్పటికైనా రాయలసీమ ప్రజల సాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అప్పర్‌భద్ర ప్రాజెక్టు నిర్మాణ పనులను ఆపించేలా ప్రస్తుత పాలకులు అయినా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాల్సి ఉంది.

2019 ఎన్నికల్లో కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లా ప్రజల ఆశీర్వాదంతో 49 ఎమ్మెల్యే స్థానాలు, 8 ఎంపీ స్థానాలు గెలుచుకున్నారు. ప్రస్తుం ఇంత కంటే ఎక్కువ స్థానాలనే కూటమి ప్రభుత్వం రాయలసీమలో గెలుచుకుంది. అయితే రాయలసీమలోని 104 సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని నిలిపేసి రాయలసీమ ప్రాంతానికి తీరని ద్రోహం చేస్తున్న అంశంపై స్పందన నామమాత్రంగానే ఉంటోంది. సాగునీటి పెండింగ్ ప్రాజెక్టుల గురించి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై పాలకులు ఇప్పటి వరకు ప్రస్తావించిన దాఖలాలు నామమాత్రమే. కర్నాటక ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన అప్పర్ భద్ర ప్రాజెక్ట్ గురించి ఏమాత్రం మాట్లాడకపోవడం సరికాదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజలు ప్రతి సారి గంపెడాసలతో నాయకులకు ఓట్లు వేసి గెలిపిస్తున్నారు. అయితే ప్రజాప్రతినిధులు మాత్రం రాయలసీమకు జీవనాడిగా ఉన్న ప్రాజెక్టుల గురించి మాత్రం పట్టించుకోవడం లేదు. ఓన్నికల ముందు అన్నీ మాట్లాడే నాయకులు ఆ తర్వా మౌనం దాలుస్తున్నారు. దీంతో రాయలసీమకు ముఖ్యంగా సాగునీటి అంశంలో నష్టం వాటిల్లుతోందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

టిడిపితో మేలు జరిగేనా..?

2024 ఎన్నికల్లో కూటమిగా జట్టు కట్టిన టిడిపి, జనసేన, బిజెపిలు ఘన విజయం సాధించాయి. రాయలసీమలో గతంలో ఎన్నడూ సాధించలేని ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలను ఆ పార్టీలు సాధించాయి. ఇలాంటి పరిస్థితుల్లో సాగు నీటి కేంద్రంపై ఒత్తిడి చేసేందుకు మంచి అవకాశం దొరికింది. ముఖ్యంగా టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాడు అన్ని విధాలా సమర్ధవంతమైన పాలన అందిస్తానంటూ పదేపదే చెబుతున్నారు. సాగునీటిపైనా ఈయనకు అపార అనుభవం ఉన్న నేపథ్యంలో పక్క రాష్ట్రాలు నిర్మిస్తున్న డ్యాంలపై దృష్టి సారించాల్సి ఉంది. సాగునీటి ప్రాజెక్టు పనులు ముందుకు సాగాలన్నా, అభివృద్ధి జరగాలన్న చంద్రబాబు రావాలని ఆ పార్టీ నాయకులు ఎన్నికల ముందు ప్రచారం చేసుకున్న విధంగా, ఆచరణలో చేసి చూపించాల్సి ఉంది.

ఖనిజసంపదల నిలయం 'అనంత' ..!

అనంతపురం జిల్లా అంటే కరువుకు నిలయంగా పిలుచుకుంటున్నప్పటికీ భూగర్భంలో మాత్రం అనంతమైన సంపదలను కలిగుంది. బంగారం, వజ్రాలు, ఇనుప ఖనిజం లైమ్ స్టోన్, క్వార్జు ఇలా రకరకాలైన విలువైన ఖనిజ సంపద అనంతపురం జిల్లా భూగర్భంలో దాగుంది. ఈ ఖనిజ సంపద ఆధారంగా పరిశ్రమలు నెలకొల్పేందుకు వీలున్నా పాలకుల దృష్టి లేక ఇప్పటికీ పేద జిల్లాగానే ఉండిపోయిందన్న విమర్శ ఉంది.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

బంగారం

ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోని రామగిరి మండలంలో బంగారు నిక్షేపాలున్నాయి. ఈ విషయం స్వాతంత్ర్యానికి పూర్వమే గుర్తించి వెలికితీసే పనులు సాగాయి. మధ్యలో అవి ఆగిపోయాయి. తిరిగి ప్రారంభిస్తామన్న ప్రకటనలు వెలువడుతున్నప్పటికీ పాలకుల శ్రద్ధ లేక పనులు మూతపడి ఉన్నాయి. ఇవి కాకుండా జిల్లాలోని ఇతర ప్రాంతాల్లోనూ కొత్తగా గుర్తించినట్టు ప్రచారం నడుస్తోంది.

వజ్రాల గని

జిల్లాలో అనేక ప్రాంతాల్లో కింబర్‌లైట్ పైప్స్ ఉన్నట్టుగా పరిశోధనాల్లో తేల్చారు. అనేక సంస్థలు ఇప్పటికే అధ్యయనం చేసి తవ్వకాలకై దరఖాస్తులు చేసుకున్నాయి. ప్రధానంగా ఉరవకొండ ప్రాంతంలో ఈ ఖనిజాలు అధికంగా ఉన్నట్టు గుర్తించారు. వజ్రకరూరు, కనగానపల్లి, కళ్యాణదుర్గంలోని తిమ్మసముద్రం ప్రాంతాల్లో ఈ ఖనిజ నిపేక్షాల ఆనవాళ్లు ఉన్నాయి

విలువైన ఇనుప ఖనజం

రాయదుర్గం ప్రాంతంలో విలువైన ఇనుప ఖనిజం ఉంది. డీ.హీరేహళ్ మండలంలోని ఓబుళాపురం, మలప నగుడి, హెచ్.సిద్దాపురం గ్రామాల పరిధిలో విలువైన ఇనుప ఖనిజముంది. ఇది వరకే ఈ ఖనిజాన్ని పెద్దఎత్తున తవ్వి విదేశాలను తరలించి వేలాది కోట్లు ఒకరే వెనకేసుకన్న ఘటనలు చోటు చేసుకున్నాయి. ఇప్పటికీ ఈ ఖనిజం నిలువలు ఇక్కడున్నాయి. దీన్ని వైజాగ్ స్టీల్ పరిశ్రమకు కేటాయించాలన్న డిమాండ్ ఉంది. కాని పాలకులు ప్రభుత్వ రంగం సంస్థలకు కాకుండా ప్రయివేటు వ్యక్తులకు కేటాయించడానికి మొగ్గుచూపుతుండటం గమనార్హం.

ఇతర ఖనిజ సంపద

లైమ్‌స్టోన్, డొలమైట్, అస్‌బెస్టాస్ వంటి ఖనిజాలు తాడిపత్రి ప్రాంతంలో విరివిగా ఉన్నాయి. వీటి ఆధారంగా ఇప్పటికే కొన్ని సిమెంటు పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటై ఉన్నాయి. ఇవి కాకుండా డీ.హీరేహళ్, గుత్తి, గుంతకల్లు, చెన్నే కొత్తపల్లి ప్రాంతాల్లో క్వార్జు ఉంది. యాడికి, పెద్దవడుగూరు సీటైట్ ఉండగా, అనేక ప్రాంతాల్లో గ్రానైట్ ఉంది. ఇలా విలువైన ఖనిజ సంపద ఉన్నా ప్రయివేటు వ్యక్తులకు లాభాలు చేకూరుతున్నాయి. తప్ప సామాన్యులకు చేకూరుతున్న ప్రయోజనం లేదు.

ప్రజాశక్తి కి
44వ వార్షికోత్సవ,
వినాయకచవితి
శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం
అనే నినాదంతో పేద ప్రజల
గుండెచప్పుడును వినిపిస్తూ,
నిజాలను నిర్భయంగా రాస్తున్న
ప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవం
సందర్భంగా, వినాయకచవితి సందర్భంగా
ప్రజలకు, అధికారులకు,
ప్రజాప్రతినిధులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు...

మీ శ్రేయోభిలాషి
అనంతపురం నగర పాలక సంస్థ

ప్రజాశక్తి కి
44వ వార్షికోత్సవ, వినాయకచవితి
శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో పేద ప్రజల
గుండెచప్పుడును వినిపిస్తూ, నిజాలను నిర్భయంగా రాస్తున్న
ప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవం సందర్భంగా,
వినాయకచవితి సందర్భంగా ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకుఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు...

మీ శ్రేయోభిలాషి
అనంతపురం నగర పాలక సంస్థ

ఉపాధి నైపుణ్యాభివృద్ధి సాధించేలా శిక్షణ

అనంతపురం జెఎన్‌టియును జాతీయ ర్యాంకింగ్‌లో అగ్రస్థానంలో నిలపడంతో పాటు ఇందులో విద్యను అభ్యశించిన ప్రతి విద్యార్థీ మంచి ఉపాధి అవకాశాలు, నూతన పారిశ్రామిక వేత్తలుగా తయారు అయ్యే విధంగా ప్రోత్సాహించేందుకు కృషి చేస్తాం. జాతీయ నూతన జాతీయ విద్యావిధానాన్ని వర్శిటీ పరిధిలోని అన్ని కళాశాలల్లో అమలు చేస్తాం. వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో అనంతపురం జెఎన్‌టియును పరిశోధనలు, నైసుణ్యాభివృద్ధిలో సాంకేతిక సొబుగులు పూయిస్తాం అని అనంతపురం జెఎన్‌టియు ఇన్‌ఛార్జి ఉపకులపతి ఆచార్య హెచ్.సుధ్శర్శన రావు తెలిపారు. ప్రజాశక్తి 44 వార్షికోత్సవం సందర్భంగా ఆయన ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలను తెలియజేశారు.

ప్రజాశక్తి-అనంతపురం

స్కిల్ సైన్స్‌స్‌తో ప్రత్యేక తర్ఫీదు

విద్యార్థులు, అధ్యాపకులు పరిశోధనల వైపు అడుగులు వేసేలా ప్రోత్సాహం

మేనేజ్‌మెంట్ విద్యలో రెండు నూతన యూజీ కోర్సులు

అటానమస్ కాలేజీల్లో విద్యా ప్రమాణాలు పెంచేలా పర్యవేక్షణ

ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్వ్యూలో జెఎన్‌టియు ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శనరావు

ప్రశ్న : అనంతపురం జెఎన్‌టియు పరిధిలో ఈ విద్యాసంవత్సరం ఇంజినీరింగ్ ప్రవేశాలు మెరుగుపడ్డాయా.?

విసి : రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రాగానే ఈఎపి సెట్ 2024 ద్వారా ఇతర రాష్ట్రాల కంటే ముందుగా కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్శహించంతో అన్ని ప్రయివేటు ఇంజినీరింగ్ కళాశాలలు, జెఎన్‌టియు కలికిరి, పులివెందుల, అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల్లో దాదాపు పూర్తయ్యాయి. ఇది మంచి శుభపరిణా మం. గతంలో ప్రభుత్వంలో ఇటువంటి పరిస్థితి ఉండేది కాదు.

ప్ర : జెఎన్‌టియు కళాశాలల్లో అధ్యాపకుల కొరతను ఎలా అధిగమిస్తారు..?

విసి : గత ప్రభుత్వం అధ్యాపకులు భర్తీ కోసం హడావుడిగా నిబంధనలు పాటించకుండా నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనిపై అనేక మంది అభ్యతరం తెలుపుతూ కోర్టులకు వెళ్లారు. దీంతో నూతన ప్రభుత్వ గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫకేషన్ రద్దు చేసి నూతన ప్రక్రియ చేపట్టేందుకు చర్యలు తీసుకుంది. అప్పటి వరకు అడహక్ అధ్యాపకులు ద్వారా విద్యార్థలకు విద్యాభోదన జరుగుతుంది.

ప్ర : రెగ్యులర్ అధ్యాపకుల ఉద్యోగోన్నతులు ఎప్పుడు.?

విసి : రెగ్యులర్ అధ్యాపకులకు వారి ప్రతిభకు అనుగుణంగా కెరీర్ అడ్వాన్స్ స్కీమ్ (సిఎఎస్) అసిస్టెంట్ ప్రొఫెసర్లుకు అసోషియేట్‌గా, అసోసియేట్ ప్రొఫెర్లును ప్రొపెసర్లుగా ఉద్యోగోన్నతులు కల్పించేందుకు నోటిఫికేష్ జారీ చేశాం. సెప్టంబర్ నెల అఖరులోపు ఈప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాం.

ప్ర : సాంకేతిక విద్యార్థులకు విద్యతో పాటు నైపుణ్యాబివృద్ధికి ఎలువంటి చర్యలు చేపట్టారు.?

విసి : సాంకేతిక విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ సూచన మేరకు అనంతపురం జెఎన్‌టియు పరిధిలోని ఇంజినీరింగ్ విద్యార్థులకు స్కిల్ సైన్సస్, సీమెన్స్ ఇంకుబేషన్ సెంటర్ ద్వారా సాంకేతిక విద్యార్థులకు నైపుణ్యం పెంపుదల చేసి వారిని చిన్న పాటి కంపెనీల్లో కాకుండా మల్టీనేషన్ కంపెనీల్లో ఉద్యోగాలు పొదే విధంగా, పారిశ్రామిక వేత్తలుగా తయారు చేసేందుకు చర్యలు చేపట్టాం. అందుకు అనుగుణంగా 16 రకాల స్కిల్ ల్యాబ్‌లు ఒకే గొడుగు కిందకు తెచ్చేలా నూతన స్కిల్ సైన్స్ సెంటరును ఏర్పాటు చేశాం. అనంతపురం జెఎన్‌టియులో ఉన్న సీమెన్స్ ల్యాబ్ ద్వారా ఇప్పటికే 16 వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చాం.

ప్ర : మేనేజ్‌మెంట్ విద్యలో నూతన కోర్సులు ప్రవేశ పెడుతున్నారా..?

విసి : అనంతపురం జెఎన్‌టియులో మేనేజ్‌మెంట్ విద్యను అధిక ప్రాధాన్యత ఇప్పటికే ఉంది. పీజీ కోర్సులు నడుస్తున్నాయి. వీటిని మరింత పెంపుదలలో భాగంగా రాబోయే విద్యా సంవత్సరంలోపు యూజీ స్థాయిలో బిబిఎ, బిసిఎ కోర్సులు ప్రవేశ పెట్టనున్నాం. అంతే కాకుండా ఎంబిఎ విభాగాన్ని ప్రస్తుతం అనంతపురం జెఎన్‌టియు ప్రాంగణం లో ఉంది. దీన్ని వర్శిటీ పరిపాలనా భవనం వెనుక ఉన్న పాత సెంట్రల్ యూనివర్శిటీ భవనంలోకి మార్చబోతున్నాం.

ప్ర: జెఎన్‌టియు పరీక్షల విభాగం పటిష్టతకు ఎటువంటి చర్యలు చేపట్టారు.?

విసి : అనంతపురం జెఎన్‌టియు పరీక్షల విభాగంలో ఇప్పటిటికే అధునిక సాంకేతిక పద్ధతుల్లో విద్యార్థులకు వేగవంతమైన సేవలు అందిస్తున్నాం. పరీక్షల ఫలితాలు వేగవతంగా ఇచ్చేందుకు చర్యలు చేపట్టాం. అనంతపురం జెఎన్‌టియు ప్రతి విద్యార్థి సర్టిఫికెట్స్ డీజీ లాకర్ ఉండేలా చర్యలు చేపట్టాం. ఇప్పటికే 80 వేల మంది విద్యార్థులు సర్టిఫికెట్స్ డీజీ లాకర్‌లో అప్‌లోడ్ చేశాం. అనంతపురం జెఎన్‌టియు పరిధిలో ప్రతి రికార్డులు కూడా డీజీ లాకర్‌లో ఉండేలా చర్యలు చేపట్టాం.రాష్ట్రంలోనే అనంతపురం జెఎన్‌టియు 11.85 లక్షల రికార్డులు డీజీ లాకర్‌లో భద్రపరిచి మెదటి స్థానంలో నిలిచింది.

ప్ర: బీ ఫార్మసీ ప్రవేశాలు ఎప్పుడు ఉండవచ్చు..?

విసి : ఫార్మసీ కౌన్సిల్ అఫ్ ఇండియా నిబంధనలు మేరకు అనంతపురం జెఎన్‌టియు పరిధిలోని ప్రతి ఫార్మసీ కళాశాలను ప్యాక్ట్ ఫైండింగ్ కమిటీలు ద్వారా ఆయా కళాశాల్లో ఉన్న మౌలిక సదుపాయాలు, విద్యార్థుల నిష్పత్తి ప్రకారం అధ్యాపకులు, ల్యాబ్‌లు పరిశీలించి నివేదికలు కోరాం. వారు నివేదికలు ఇచ్చారు. అందుకు అనుగుణంగా ఆయా కళాశాలకు సీట్లు ఇస్తాం. ఫార్మసీ కౌన్సిల్ అఫ్ ఇండియా నుంచి ఆమెదం వచ్చిన వెంటన్ బీ.ఫార్మసీ అడ్మిష్ల ప్రక్రియ మెదలవుతుంది. ఈ ఏడాది నుంచి అనంతపురం జెఎన్‌టియు పరిధిలో మరో నాలుగు ఫార్మసీ కళశాలు కొత్తగా అందుబాటులోకి రానున్నాయి.

కొనసాగు...తున్న సాగునీటి ప్రాజెక్టులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం జల్లా అంటూనే గుర్తుకొచ్చేది కరువు. జైసల్మీర్ తరువాత అత్యల్ప వర్షపాతం కురిసే ప్రాంతం. జిల్లా సగటు సాధారణ వర్షపాతం 512.5 మిల్లీమీటర్లు ఉంది. 700 మిల్లీమీటర్ల కంటే తక్కువ వర్షపాతం పడే ప్రాంతాల్లో 30 శాతానికి పైగా సాగునీటి వసతి కల్పించబడి ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. కానీ జిల్లాలో సాగునీటి లభ్యత 20 శాతంలోపే ఉంది. అది కూడా భూగర్భ జలాలను కలుపుకుని. ఉపరితలంగా లభించే నీరు పది శాతంలోపే ఉంటుంది. ఈ జిల్లాకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు తీసుకొస్తామని పాలకులు అనేక ఏళ్లుగా వాగ్ధానాలు చేస్తూనే ఉన్నారు. కాని ఇప్పటికీ అవి కార్యరూపం దాల్చడం లేదు. ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ కూడా అధ్వాన్నంగా ఉండటంతో పూర్తి సామర్థ్యంతో నీటిని అందుకోలేని దుస్థితి నెలకొంది.

అధ్వాన్న స్థితికి చేరిన తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ (హెచ్‌ఎల్‌సి)

అనంతపురం జిల్లాకు నిఖరమైన సాగునీటి జలాలున్న ప్రాజెక్టు తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఒక్కటే. ఈ ప్రాజెక్టుకు తుంగభద్ర డ్యామ్ నుంచి ఎగువ ప్రధాన కాలువ ద్వారా నీటిని అందించడం జరుగుతోంది. 1956లో ఈ డ్యామ్ నిర్మాణం పూర్తయిన సమయంలో ఎగువ ప్రధాన కాలువకు 32.50 టిఎంసిల నీళ్లను కేటాయించారు. దీని ప్రకారం 2.82 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరిచ్చే విధంగా ఆయకట్టుకు గుర్తించారు. ఇందులో 1.45 లక్షల ఎకరాలు అనంతపురం, 14,255 ఎకరాలు ఆలూరు బ్రాంచ్ కాలువ కింద కర్నూలు జిల్లాకు 1.25 లక్షల ఎకరాలు కడప జిల్లాలోని మైలవరం, పులివెందుల బ్రాంచ్ కెనాల్‌కు కేటాయించారు. తుంగభద్ర డ్యామ్ పూడిక కారణంగా నిలువ సామర్థ్యం తగ్గడంతో ఇప్పుడు 26 టిఎంసిల వరకే ఏడాదికి కేటాయిస్తున్నారు. 1956లో నిర్మించిన తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఇప్పుడు శిథిలావస్థకు చేరింది. దీన్ని ఆధునీకరించాలని 2008లో రూ.458.42 కోట్లతో పనులు చేపట్టారు. ఈ పనులను అర్థాంతరంగా నిలిపివేశారు. రూ.309 కోట్లు ఖర్చు చేశాక గత వైసిపి ప్రభుత్వ హయాంలో పనులను రద్దు చేశారు. పనులు మధ్యలో ఆగిపోయిన నేపథ్యంలో కాలువ గట్లు పూర్తిగా బలహీనపడ్డాయి. నీరు పూర్తి సామర్థ్యంలో విడుదల చేస్తే ఎక్కవక్కడే గండ్లు పడిపోతున్నాయి. దీని ఆధునీకరణ చేపట్టాల్సిన అవసరముంది. ఇప్పుడు కొత్తగా వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం పనులను ఏ విధంగా చేపడుతుందో చూడాల్సి ఉంది.

జిల్లా వైశాల్యం : 10204 చ.కిలోమీటర్లు
అటవీ వైశాల్యం : 790.06 చ.కిలోమీటర్లు
రెవెన్యూ డివిజన్లు : 3
రెవెన్యూ మండలాలు : 31
గ్రామ పంచాయతీలు -577
నగర పాలక సంస్థం : 1
మున్సిపాలిటీలు : 5
జనాభా మొత్తం 22.40
(2011 జనాభా లెక్కల ప్రకారం)
స్త్రీలు : 11.08 లక్షలు
పురుషులు : 11.32 లక్షలు
గ్రామీణ జనాభా : 14.87 లక్షలు
పట్టణ జనాభా : 7.53 లక్షలు
స్త్రీ పురుష నిష్పత్తి : 1000:977
భూమి :
మొత్తం భూమి : 28.07 లక్షల ఎకరాలు
సాగుభూమి : 14.85 లక్షల ఎకరాలు
పారమెంటు స్థానాలు : 1
అసెంబ్లి స్థానాలు : 7

హంద్రీనీవా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

అనంతపురం జిల్లా సాగు,తాగునీటి కష్టాలు తీర్చే ఆలోచనతో చేపట్టిన హంద్రీనీవా అడుగులు ముందుకు మూడు.. వెనక్కు నాలుగు అడుగులు అన్న చందంగా మారింది. శ్రీశైలం డ్యామ్ బ్యాక్ వాటర్ నుంచి కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు సాగు,తాగునీటిని 40 టిఎంసిలు ఇవ్వాలన్నది లక్ష్యం. ఇందులో ఒక్క అనంతపురం జిల్లాకే 23 టిఎంసిలు ఇవ్వాలని నిర్ణయించి ప్రారంభించారు. దీని ద్వారా అనంతపురం జిల్లాలో 2.65లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందివ్వాలన్నది లక్ష్యం. అయితే తరువాత వచ్చిన డిమాండ్లు ఇతర కారణాలతో ఒక్క అనంతపురం జిల్లాకే 40 టిఎంసిల నీళ్లు అవసరమవుతాయి. దీంతో ఇప్పుడున్న కాలువ ప్రవాహ సామర్థ్యంతో నీటిని తీసుకురావడం సాధ్యం కాదని, ప్రవాహ సామర్థ్యాన్ని ఆరు వేల క్యూసెక్కులకు పెంచాలని నిర్ణయించారు. ఇందుకు ఆరు వేల కోట్లతో టెండర్లు ఆహ్వానించారు. కాని పనులు మాత్రం ప్రారంభవలేదు. ఉన్న అరకొర నీళ్లతోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది. అంతేకాకుండా ఈ ప్రాజెక్టుపై ఆధారపడి రూ.803 కోట్లతో చేపట్టిన అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల పథకం, రూ.968 కోట్లతో చేపట్టిన భైరవానితిప్ప ఎత్తిపోతల పథకం, రూ.890 కోట్లతో ఉరవకొండ ప్రాంతంలో చేపట్టిన కమ్యూనిటీ లిఫ్టు కమ్ డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టు అన్నీ ఎక్కడివక్కడే ఆగపోయి ఉన్నాయి. ఇవి పూర్తయి ఉంటే వేలాది ఎకరాల ఆయకట్టుకు నీరందించేందుకు వీలుండేది.

నగరపాలక సంస్థకు ఏమైంది..?

పాలకవర్గంలో అంతర్గత విభేదాలు, లుకలుకలు..
గాడి తప్పిన పాలన

ప్రజాశక్తి అనంతపురం కార్పొరేషన్

అనంతపురం నగరపాలక సంస్థకు ఏమైంది అన్న చర్చ విస్తృతంగా నడుస్తోంది. జులైలో జరిగిన కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశంలో పాలకవర్గంలోని అంతర్గత విభేదాలు లుకలుకలు బహిర్గతమయ్యాయి. పాలక వర్గంలోని విభేదాలు ప్రత్యేకించి అవినీతి అక్రమాల వ్యవహారాలపై చర్చ సాగింది. సాధారణ సర్వసభ్య సమావేశానికి మునుపు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ నిర్వహించిన అధికారుల సమీక్షా సమావేశంలో సైతం కంపోస్ట్ యార్డ్ బయోమైనింగ్ అక్రమాలను ప్రధానంగా ప్రస్తావించారు. రూ. 23 కోట్ల రూపాయల టెండర్ దక్కించుకున్న నోవా గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ కంపెనీ కంపోస్ట్ యార్డు లోని కొండల్లో ఉన్న చెత్తను పూర్తిస్థాయిలో బయోమైనింగ్ చేయకుండా అర్ధాంతరంగా పనులు నిలిపివేసి వెళ్లిందని ఇందుకు సంబంధించి బిల్లుల ప్రాసెసింగ్ కూడా జరుగుతోందని ప్రధానంగా ప్రస్తావించారు. కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశంలో అప్పటి కమిషనర్ మేఘ స్వరూప్ సమక్షంలోనే కంపోస్ట్ యార్డ్ అవినీతి అక్రమాల చర్చ కొనసాగింది. ఇందులో ఇంజినీరింగ్ అధికారుల నిర్వాకాలు సైతం ఉన్నాయని పేర్కొనడం గమనార్హం. దీనికి తగ్గట్టుగా కంపోస్ట్ యార్డ్ టెండర్ ప్రక్రియ చరిత్రను అప్పటి సూపరింటెండెంట్ ఇంజనీర్ రామ్మోహన్ రెడ్డి వివరించపోగా సభ్యులు అడ్డు తగిలారు. అవినీతి జరిగిందా.. లేదా.. అనే అంశాలకు సంబంధించి చెప్పాలని కంపోస్ట్ యార్డ్ చరిత్రను అవసరం లేదని సభ్యులు స్పష్టం చేశారు. ఇంత జరిగినా అప్పటి కమిషనర్ మేఘ స్వరూప్ బయోమైనింగ్ టెండర్ సంబంధించిన రెండు కోట్ల బిల్లును సంతకం చేసి పంపటం జరిగింది. ఈ అంశం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అయితే ఎగ్జామినార్ గోవింద్ ఈ బిల్లులో పలు అంశాలకు సంబంధించి అభ్యంతరాలు లేవనెత్తడంతోపాటు రోజుకు వెయ్యి టన్నుల చెత్తను బయో మైనింగ్ చేయటం, టెండర్‌లో పొందుపరిచిన యంత్రాల సామర్థ్యం కాగా ఇంజినీరింగ్ అధికారులు రోజుకు 2000 టన్నుల చెత్తను బయో మైనింగ్ జరిపినట్లు మెజర్మెంట్ బుక్‌లో రికార్డు చేయటాన్ని ఎగ్జామినేర్ ప్రధానంగా ఎత్తి చూపారు. దీన్నిబట్టి చూస్తే కంపోస్ట్ యార్డ్ బయో మైనింగ్ ప్రక్రియలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయన్న వాదనలకు బలం చేకూరినట్లుంది. ఈ బిల్లును ప్రాసెసింగ్ చేయడంలో ఇంజినీరింగ్ అకౌంట్ సెక్షన్ల ప్రమేయం పాత్ర ఊహించిన దానికన్నా ఎక్కువగానే ఉన్నట్లు అర్థమవుతోంది.

పాలకవర్గ సభ్యులు అవినీతి అక్రమాల పరంపరపై వివిధ సమావేశాలు సమీక్షలలో లేవనెత్తి సమాధానం కోరుతున్న ఆ రెండు విభాగాలు మౌనమే సమాధానం అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. పాలకవర్గ సభ్యుల వేదన అరణ్య రోదనగా మారుతోంది. వారు గూడు ఎలా ఉన్నా గోడు ఎలా ఉన్నా తమకు అక్కర్లేదని వారి అభిప్రాయాలకు విలువ లేకుండా చేస్తూ తమ వంతు క్రియాశీలక పాత్ర పోషించటంలో ఆ రెండు విభాగాలు చురుగ్గా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తగ్గట్టుగానే పాలక సభ్యుల అంతర్గత విభేదాలు లూకలుకలను ఆసరాగా చేసుకుని వివిధ విభాగాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి అనే చర్చ నడుస్తోంది. దీంతో నగరపాలక సంస్థలు పాలన గాడి తప్పిందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

సెంట్రల్ పార్క్ రిజర్వు స్థలం పరిరక్షణలో సైతం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు సర్వత్రా విన్పిస్తున్నాయి. సంవత్సరాల తరబడి సమావేశాలలో గంటల తరబడి వాదనలు వినిపిస్తూ చర్చలు సాగిస్తున్న ఒక్క ఇంచు ముందుకు కూడా స్థల పరిరక్షణ చర్యలు చేపట్టక పోవడం గమనార్హం. పారిశుద్ధ్య కార్మికులకు సరఫరా చేయాల్సిన పనిముట్ల అంశంలో సైతం కోటి రూపాయలకు పైగా అవినీతి జరిగిందన్న అంశం పై ఇంతవరకు చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. గతంలో ఎన్నడూ లేని విధంగా సాక్షాత్తు పాలకవర్గ సభ్యులే నగరపాలక సంస్థలోని పాలనలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై గళం వినిపిస్తున్నా చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లుగా మారిందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. నగరంలో అక్రమ కట్టడాలు యథేచ్ఛగా సాగిపోతుంటే వాటిని నిరోధించకుండా చేతులు ముడుచుకు కూర్చుంటున్నారన్న చర్చ నడుస్తుంది కొంతమంది ఇదే అదనుగా చేసుకుని కోట్లకు పడగలెత్తారన్న వాదనలు వినిపిస్తున్నాయి. నగరంలోని అక్రమ కట్టడాల వ్యాపారం జోరుగా సాగుతుంటే వాటిని నిరోధించాల్సిన వారే ప్రోత్సహిస్తున్నారన్న వాదనలు విన్పిస్తున్నాయి. దొంగే దొంగ అన్నట్లుగా పరిస్థితి తయారయిందని ప్రజలు చర్చించుకుంటున్నారు ఇలా చెప్పుకుంటూ పోతే నగరపాలక సంస్థలోని పాలన అధమ స్థాయికి చేరిందని చెప్పుకోవటంలో వింత ఏమీ లేదనే భావన వ్యక్తం అవుతోంది.

వాటర్ వర్క్స్ విభాగంను చూస్తే ఏడాది కాలంగా నిరంతరం మోటార్ల మరమ్మతు లీకేజీలు వెరసి నగర ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. దీనిపై ప్రధానంగా దృష్టి సారించి అనంత నగర ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మోటార్ల మరమ్మతుతోనే లక్షలాది రూపాయలు మాయం అవుతున్నా వాటి పనితీరు మెరుగుపడకపోవడం విశేషం. దీనికి తోడు ఏడాదిన్నర కాలంగా రెగ్యులర్ సూపరిండెంట్ ఇంజనీర్ నియామకం జరగలేదు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లనే ఇన్‌ఛార్జి సూపరిండెంట్ ఇంజినీర్లుగా నియామకం చేస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లపై అదనపు పని భారం పడుతోంది. పిఎబిఆర్ డ్యామ్‌లో మోటార్ల భవితవ్యం మరమ్మతులు చేసిన గాడిలో పడకపోవడం, ఏదో ఒక సమస్య ఉత్పన్నమవ్వటం కూడా పదేపదే జరుగుతోంది. వీటిని సరిదిద్దడానికి నిర్దిష్ట చర్యలు చేపట్టే దిశగా అడుగులు వేస్తున్న ఇంకా ఆచరణకు నోచుకోవడం లేదు. అధికారుల బదిలీలకు ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో ఇదే అదనుగా అధికార యంత్రాంగం సైతం బదిలీ మూడ్‌లోకి వెళ్లిపోయింది. వారు కోరుకునే చోటుకు వెళ్లడానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటూ కార్పొరేషన్ అధికారులు బిజీగా కాలం గడుపుతున్నారు. ఈ వ్యవహారం చూస్తుంటే అందరూ వెళ్లి బదిలీపై వెళ్లే వారే మరి పని చేసే వారు ఎవరో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

విద్యార్థులు సౌత్ ఇంటర్ జోన్ క్రీడల్లో రాణించాలి

జెఎన్‌టియు ఇన్‌ఛార్జి విసి ఆచార్య హెచ్.సుదర్శనరావు

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు పరిధిలోని విద్యార్థులు సౌత్ ఇంటర్ జోన్ క్రీడల్లో రాణించాలని ఇన్‌ఛార్జి ఉకులపతి ఆచార్య హెచ్.సుదర్శనరావు, ఫిజికల్ డైరెక్టర్లు సూచించారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం ఉపకులపతి అధ్యక్షతన 15వ స్పోర్ట్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఇన్‌ఛార్జి ఉపకులపతి, స్పోర్ట్స్ కౌన్సిల్ ఛైర్మన్ ఆచార్య హెచ్.సుదర్శన రావు, ఆచార్య దేవన్న, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య హాజరయ్యారు. ఉపకులపతి మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి సంబంధించిన క్రీడా వివరాలను వివరించారు. 2024-25 సంవత్సరానికి సబంధించిన వివిధ క్రీడలు, నిర్వహించాల్సిన కాలేజీలు, క్రీడల అభివృద్ధికి సంబంధించిన విషయాలను స్పోర్ట్స్ కౌన్సిల్‌కు వివరించారు. ఆల్ ఇండియా, సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో ఎక్కువ పతకాలు సాధించే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. 2024-25 ఆల్ ఇండియా, సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొనేందుకు యూనివర్సిటీ అధికారులు తగిన ఆర్థిక వనరులకు అనుమతి ఇచ్చారని విశ్వవిద్యాలయ క్రీడలకు సంబంధించి వసతులు ఏర్పాటు చేయాలని విసి సూచించారు. సమావేశంలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.క్రిష్ణయ్య, ఆచార్య ఎన్.దేవన్న, అకడమిక్ ప్లానింగ్ డైరెక్టర్ ఆచార్య సత్యనారాయణ, పరీక్షల విభాగం డైరెక్టర్ ఆచార్య వి.నాగప్రసాద్ నాయుడు, ఓటిపిఆర్ఐ డైరెక్టర్ ఆచార్య బి.దుర్గాప్రసాద్, అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి.చెన్నరెడ్డి, పులివెందుల ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఈ.అరుణకాంతి, కలికిరి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వెంకటప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య టి.త్యాగరాజన్, స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ఆచార్య ఎస్‌కె.షంషాద్ బేగం, ఆదిశంకర కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ గూడూరు విద్యాలయ ఫిజికల్ డైరెక్టర్ జి.రవిచంద్ర, అన్నమాచార్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ రాజంపేట విద్యాలయ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.నాగముని, జెఎన్‌టియు ఎ స్పోర్ట్స్ సెక్రటరీ ఆచార్య బి.జోజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాన్ఫరెన్స్ హాలులో జరిగిన 15వ స్పోర్ట్స్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న జెఎన్‌టియు ఇన్‌ఛార్జి విసి ఆచార్య హెచ్.సుదర్శనరావు

ఆర్థిక సాయం అందిస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి కుటుంబానికి చేయూత

ప్రజాశక్తి -అనంతపురం

అనంతపురం జేఎన్టీయూలో విధులు నిర్వహిస్తున్న అవుట్‌సోర్సింగ్ (ఆప్కోస్) ఉద్యోగి ఎం.నాగలక్ష్మి" (డ్రైవర్ శివరామి రెడ్డి గారి భార్య) కొన్నిరోజులు క్రితం ప్రమాద వశాత్తు నీటి సంప్‌లో పడి మరణించింది. నాగలక్ష్మి మృతిపై స్పందించిన అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు ఆర్థిక సాయం చేసేందుకు ముందుకొచ్చారు. డ్రైవర్ శివరామిరెడ్డికి ధైర్యం చెప్పారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో నాగలక్ష్మి సంతాప సభను వర్సిటీ ఉపకులపతి, రిజిస్ట్రార్ సహకారంతో యూనివర్సిటీ నూతన పరిపాలన భవనంలో నిర్వహించరు. యూనివర్సిటీ, ప్రభుత్వం నుంచి రావాల్సిన మట్టి ఖర్చులు రూ.15 వేలు రిజిస్ట్రార్ ద్వారా అందించారు. అసోసియేషన్ కృషి చేసి మొదటిసారిగా ఈఎస్ఐ నుంచి కూడా మట్టి ఖర్చులు రూ. 15వేల సహకారంతో అందజేశారు. అనంతపురం జెఎన్‌టియు ఆప్కోస్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో వారి కుటుంబ సభ్యులకు రూ.36,666 ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. శుక్రవారం జెఎన్‌టియు ఇన్‌ఛార్జి ఉపకులపతి హెచ్. సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య చేతుల మీదుగా చెక్కును మృతురాలి భర్త శివరామిరెడ్డికి అందచేశారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియు ఆప్కోస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఓ.శిరిష్ రెడ్డి, సెక్రెటరీ డి.వెంకట రాముడు, ట్రెజరర్ డి.రహంతుల్లా, వైస్-ప్రెసిడెంట్ ఎం.క్రిస్టియ్య, జాయింట్-సెక్రెటరీ ఎ.సాయినాథ్, కన్వీనర్ జి.దివాకర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ ఎం.వెంకట రాముడు, మహ్మద్ రఫీ, ఉద్యోగులు శివకుమార్, రఘునాథ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

తాడేపల్లిలోని ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం

ప్రజాశక్తి అప్రతిహత ప్రస్థానం

తెలుగు నేలపై ప్రారంభమైన మొట్టమొదటి దినపత్రిక ప్రజాశక్తి. 1942లో వారపత్రికగా ప్రారంభమై 45లో దినపత్రికగా ఎదిగింది. ఇప్పటికి ప్రజాశక్తి స్వర్ణోత్సవాన్ని కూడా పూర్తి చేసుకుని 79 ఏళ్లుగా పురోగమిస్తోంది. ఈ 79 ఏళ్ల గమనంలో అనేక ఆటుపోట్లను, ఎత్తుపల్లాలనూ అధిగమించింది. 44 ఏళ్ల క్రితం ప్రజాశక్తి దినపత్రికగా పునఃప్రారంభమై నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకుని 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సమయం ఇది. ప్రారంభమైంది మొదలు పాఠకుల ఆదరణ, శ్రేయోభిలాషుల సహకారంతో అప్రతిహతంగా పురోగమిస్తోంది. ప్రజా ఉద్యమంలోనూ, పత్రికా రచనల్లోనూ సవ్యసాచిలా రాణించిన మోటూరు హనుమంతరావు సంపాదకత్వంలో, మహానేత పుచ్చలపల్లి సుందరయ్య దార్శనికతలో 1981 ఆగస్టు 1న

విజయవాడ కేంద్రంగా ప్రారంభమైన ప్రజాశక్తి అనతి కాలంలోనే ఉమ్మడి రాష్ట్రంలో 10 కేంద్రాలకు విస్తరించింది. నవ్యాంధ్రప్రదేశ్‌లో నేడు 8 కేంద్రాల నుంచి ప్రచురితమవుతోంది. పత్రికా రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికను అందుకోవడానికి ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా పోరాటాలకు అక్షరసాయాన్ని అందిస్తూ ప్రత్యామ్నాయ జర్నలిజాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రజల సహకారం, సిబ్బంది నిబద్ధత ఆధారంగా ప్రజాశక్తి పయనం ముస్ముందుకు సాగుతోంది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ నుండి విజయవాడకు తరలి వచ్చిన ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం కొన్నాళ్లు అద్దెభవనంలో సాగింది. ఇప్పుడు 2020 నవంబరు 6వ తేదీన రాష్ట్ర రాజధాని కేంద్రం తాడేపల్లిలో నిర్మాణం పూర్తి చేసుకున్న సొంత భవనం నుండి కార్యకలాపాలను సాగిస్తూ అప్రతిహతంగా పురోగమిస్తోంది.

ప్రజాశక్తి వారపత్రికగా నడిచింది. వారపత్రిక తేవడానికి అవసరమైనంత మేరకు కంపోజింగ్, ప్రెస్ ఉన్నాయి. దినపత్రికగా తీసుకురావడానికి చాలా సిబ్బంది కావాలి. యంత్రాంగమూ పెరగాలి. మూడు నెలల ముందు సన్నాహాలు మొదలయ్యాయి. సుందరయ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు. ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీల వాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య... కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. అప్పటివరకూ విశాలాంధ్ర మాత్రమే వామపక్ష దినపత్రికగా వెలువడుతుండేది. కమ్యూనిస్టు పత్రికలంటే అదే నమూనాలో ఊహించేవారు. సాధారణ వార్త ఎంత ముఖ్యమైనదైనా, అంతకంటే పార్టీ సంబంధమైన వార్తకే ప్రథమ ప్రాధాన్యతనివ్వడం, ఉద్యమ సంబంధమైన నాయకుల ప్రకటనలు మొదటిపేజీలో ఇవ్వడం ఇందులో ప్రధానాంశం. అయితే ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపరుగా కాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది. అంటే కేవలం పార్టీ సంబంధిత వార్తలు మాత్రమే కాకుండా, అన్ని రకాలైనవి ఇవ్వాలని నిర్ణయమైంది. ఇదో కొత్త ఒరవడి. అయితే దాన్ని సంపూర్ణం గావించడానికి చాలా కాలం పట్టింది. ప్రజాశక్తి దినపత్రిక పున్నప్రారంభమైన కొద్ది రోజుల్లోనే కారల్ మార్క్స్ శతజయంతి ఉత్సవాలు వచ్చాయి. అ పైన సిపిఎం జాతీయ మహాసభలు విజయవాడలో అపూర్వంగా జరిగాయి. ఇవన్నీ కూడా పాఠకులకు ఆసక్తికరమైన సందర్భాలు కావడంతో పత్రిక చురుగ్గా నడిచింది. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు.

ప్రత్యేకతలు... ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రిక స్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్ద ఫొటో హిందూ దినపత్రిక తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్లు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్ ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో, పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో ఉన్న పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి.

ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ఉన్నంతలో అదనపు ఆకర్షణలు, శీర్షికలను జత చేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేష కృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతల్లో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు సంపాదకీయం దానికి పెద్ద పెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితభావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలకు ధీటుగా అది ముందుకు సాగింది.

1984 ఎన్నికల పోరాటంలో ప్రజాశక్తి ఇచ్చిన సమాచారం, ప్రత్యేక ఫీచరింగ్ నినాదాలు వంటివి అందరినీ ఆకర్షించాయి. 1985లో కారంచేడులో దళితులపై హత్యాకాండ జరిగింది. ఆ వార్తను ముందుగా ఇచ్చిన వాటిలో ప్రజాశక్తి ఒకటి. తర్వాత కూడా ఆ వివరాలను ప్రత్యేక ప్రాధాన్యతతో ఇస్తూ వచ్చింది. 1985 మే 25న సుందరయ్య కన్నుమూశారు. పత్రిక మొదటి పేజీలో ఆయన పెద్ద ఫోటోతో రాసిన లీడ్ పాఠకులను కదిలించింది. లౌకిక పార్టీల ఆధ్వర్యంలో సాగిన ఉద్యమాలకు ఎప్పుడూ ప్రజాశక్తి వాణిలా పని చేస్తూ వచ్చింది. దానితో పాటు పలు శీర్షికల ద్వారా రాజకీయ, సైద్ధాంతిక చైతన్యం పంచిపెట్టింది.

1988 డిసెంబర్‌లో వంగవీటి మోహనరంగా హత్యానంతరం అల్లర్లు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. సంయమనంతో, సమతుల్యతతో వ్యవహరించి వాస్తవాలను వెలికితీసి ప్రచురించింది. 1987 తర్వాత రాజీవ్‌గాంధీ బోఫోర్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. ఆ సమాచారాన్ని తేవడంలో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహించింది. హిందూ దినపత్రిక సహ సంపాదకునిగా ఉన్న ఎన్.రామ్ బోఫోర్స్ కుంభకోణం తాలూకా కీలక పత్రాలను తమ పత్రికలో ప్రచురించడానికి అప్పటి సంపాదకులు అంగీకరించనందున ఇతర పత్రికల ద్వారా విడుదల చేశారు. తెలుగులో ఆయన ప్రజాశక్తిని ఎంచుకున్నారు. బోఫోర్స్ వార్తల ఫీచరింగ్‌తో వచ్చిన ప్రజాశక్తి మార్కెట్లో పెద్ద సంచలనమైంది. ఆ నేపథ్యంలో 1989లో కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చింది. రాష్ట్రంలోని తెలుగుదేశం ఓడిపోయి, కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో ప్రజాశక్తి రాజకీయ బాధ్యత పెరిగింది. రాజకీయాంశాలతో పాటు పత్రిక ఆదాయాన్ని పెంచే అడ్వర్‌టైజ్‌మెంట్లు, ఇతర యంత్రాంగాన్ని పెంచుకోవడంపై కేంద్రీకరణ పెరిగింది.

1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు వెళ్లారంటే బూర్జువా దశను దాటి సోషలిస్టు దశలోకి ప్రవేశించారన్న మాట అని చమత్కరించారు. సుందరయ్య రాజకీయాలతో పాటు సాంకేతిక అభివృద్ధి గురించి తనతో తరచూ చర్చించేవారని, ప్రజాశక్తిని చూస్తుంటే ఆయన కలలు నిజమైనట్లు అనిపిస్తోందని రామ్ కరతాళధ్వనుల మధ్య అన్నారు. పదో వార్షికోత్సవానికి సోదర పత్రికల సంపాదకులందరూ హాజరై అభినందించారు.

కొత్త పుంతలు

విద్యుచ్ఛక్తి ఉద్యమంతో మొదలెట్టి ప్రజాశక్తి ప్రజా ఉద్యమాలతో, ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరుగుదలే కాక మరింత జనరంజకంగా మారాయి. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి.

2001లో 20వ వార్షికోత్సవంలో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, శ్రీకాకుళం, ఒంగోలు ఎడిషన్లు వచ్చాయి. ఇంతేకాక వందల సంఖ్యలో కంప్యూటర్ కేంద్రాలు వెలిశాయి. జిల్లా సబ్ సెంటర్లు ఏర్పడ్డాయి. 2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్స్ కూడా మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, విస్తరించిన పునాది, మారిన దృక్పథం ఇవన్నీ కలిసి ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి. ఫలితంగా దాని ప్రతిష్ట, ప్రజాదరణ పెరిగాయి. 1997లో విశాఖ ఎడిషన్ రాష్ట్రంలో మూడో ఎడిషన్‌గా, 2006 నవంబరు 7వ తేదీన శ్రీకాకుళం ఎడిషన్ రాష్ట్రంలో తొమ్మిదో ఎడిషన్‌గా, ఆ తర్వాత ఒంగోలు పది, అనంతపురం 11 ఎడిషన్‌గా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రజాశక్తి కొనసాగుతోంది. తెలంగాణలో 2015 మార్చి 21 నుంచి 'నవ తెలంగాణ' పత్రికగా రూపాంతరం చెందింది.

ప్రజాశక్తి రజతోత్సవ సభలో పాల్గొన్న అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్, ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి (ఫైల్‌ఫొటో)

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలా మంది భయపడ్డారు. కానీ అధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమైంది. జయప్రదంగా నడిచింది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది.

అనంతలో ప్రజాశక్తి ఎడిషన్ ప్రారంభం

2017 ఆగస్టు 7వ తేదీ అనంతపురం జిల్లాలో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అంతకు మునుపు కర్నూలు ఎడిషన్ కేంద్రంగా అనంతపురం జిల్లా పేజీలు ముద్రణ అయ్యేవి. జిల్లా పాఠకులకు ప్రజాశక్తిని మరింత చేరువ చేయాలన్న ఉద్దేశంతో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఎడిషన్ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. అప్పటి సమాచార శాఖ మంత్రి, ఇప్పటి రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, అప్పటి ప్రజాశక్తి ఎడిటర్ ఎంవిఎస్.శర్మతో పాటు పలువురు ప్రజాశక్తి అభిమానులు, పాఠకుల సమక్షంలో ఎడిషన్‌ను ప్రారంభించారు. అప్పటి నుంచి జిల్లాలోనే ప్రజాశక్తి పత్రిక ముద్రణ అవుతూ పాఠకులకు ఉదయాన్నే చేరుతోంది.

మరో మలుపు

1990 ప్రజాశక్తిలో మరో మలుపు. అందులో ఒకటి కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారంభం. అప్పటికే పలు దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశ పెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. 1999 మే 19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకుంది. సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తేగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకూ కంప్యూటర్‌పై చేసి, లే అవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజీనేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది.

ఎరువులు, విత్తన డీలర్ల సంఘం ఎన్నికలు ఎప్పుడో ..!

ఏడేళ్లు గడుస్తున్నా పదవుల్లో పాత కాపులే ...

ప్రజాశక్తి -అనంతపురం

ఎరువులు విత్తనాలు పురుగు మందులు దుకాణాల సంఘంలో ఏడేళ్లు గడుస్తున్న పాత కాపులే పదవుల్లో కొనసాగడం విమర్శలకు తావిస్తోంది. పదవుల్లో ఉన్నవారు ఏ పార్టీ అధికారం ఉంటే ఆపార్టీ నాయకులుగా చాలామని అవుతూ వారి స్వప్రయోజనాలు కోసం సంఘంల్లో పదవుల్లో కొనసాగుతున్న ట్లు ఎరువులు డీలర్లు నుంచి విమర్శ లు వస్తున్నాయి. ఆఖరికి ఏడాది కి ఒకమారు కార్యవర్గ సమావేశం పెట్టిన దాఖలాలు లేవని డీలర్లు విమర్శిస్తున్నారు. సభ్యుల సంక్షేమం గురించి గానీ వ్యవసాయం మరియు విజిలెన్స్ డిపార్ట్ మెంట్ నుంచి అనేక ఇబ్బందులను ఎరువులు, విత్తన, పురుగు మందుల డీలర్లు ఎదుర్కొంటున్నారు. సంఘం సభ్యులు సంక్షేమం గురించి పట్టించుకోకుండా పదవుల్లో పాతుకు పోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 14 హోల్‌సేల్, సుమారు 900 పైగా వరకు విత్తనాలు పురుగుమందుల డీలర్లు ఉన్నారు. వ్యవసాయ శాఖకు ఈ దుకాణాలు ఆదాయ వనరులుగా మారాయి. ఏడాది ఒక మారు లైసెన్స్ లు రెన్యూవల్ కోసం దరఖాస్తులు సమర్పస్తున్న తరుణంలో డీలర్లను తనిఖీల పేరుతో వారి దుకాణాలు స్టాఫ్ సేల్ నోటీసులు పేరుతో భయాందోళన గురించి గురి చేస్తున్నారు. అసోసియేషన్ పదవుల్లో ఉన్న నాయకులు వ్యవసాయ అధికారులకు వసూళ్లు చేయించే వనరులుగా మారిపోయారు. జిల్లాలో ఏడాది ఖరీఫ్, రబీ కాలంలో సరైన వర్షాలు కురవక వ్యాపారాలు అంతంత మాత్రం గానే జరుగుతున్నాయి. అండర్ సెల్ లో కూడా టర్నోవర్ కోసం వ్యాపారాలు చేస్తున్నారు. మరోవైపు ఎరువులు విత్తన పురుగుమందుల కంపెనీలు వారి వ్యాపారాలు జరిగేందుకు ఓ ఫామ్, పీసీ ఇంక్లూజన్ డీలర్ల ద్వారా వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారు. దీంతో ఎరువులు, పురుగుమందులు, విత్తనాల దుకాణాలపై అటు వ్యవసాయ శాఖ, విజిలెన్స్ డిపార్ట్మెంట్లు తనిఖీల పేరుతో మూలిగే నక్కపై తాటికాయపడిన చందంగా కేసులు రాస్తున్నారు. చదువుకున్న నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు లేక వ్యాపారాలు చేసుకుంటుంటే వ్యవసాయ శాఖ నుంచి అనేక ఒత్తిళ్ళు వస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటు వ్యవసాయం శాఖ అధికారులకు మరియు డీలర్ల కు వారధిగా పనిచేసిన నాయకులు ఏళ్ల తరబడి నాయకులుగా చాలామణి అవుతూ అటు, రాజకీయంగా, ఆర్థికంగా బలపడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఎరువులు, పురుగు మందులు, విత్తనాల డీలర్ల సంఘం నాయకులు సభ్యుల సమస్యలపై స్పందించాలని, నూతన సంఘం ఏర్పాటుకు ఎన్నికలు నిర్వహించాలని పలువురు డీలర్లు కోరుతున్నారు.

అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలలో కారుణ్య నియామకం

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలలో ట్రిపుల్‌ఈ విభాగంలో కార్పెంటర్‌గా పని చేస్తున్న బి.శ్రీనివాసులు మృతి చెందాడు. దీంతో ఆయన కుమారుడైన బి.గోవిందరాజులు ను జూనియర్ అసిస్టెంట్‌గా నియమిస్తూ ఇన్‌ఛార్జి ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శనరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య, ఓఎస్‌డి ఆచార్య ఎన్.దేవన్న ఆదేశాల మేరకు జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి.చెన్నారెడ్డి గోవిందరాజులుకు కారుణ్య నియామక ఉత్తర్వు పత్రాలను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్లు బి.దుర్గాప్రసాద్, రంగానాయక్ పాల్గొన్నారు.

2017 ఆగస్టు 7వ తేదీ ప్రజాశక్తి ఎడిషన్ మొదటి పత్రికను విడుదల చేస్తున్న అప్పటి అప్పటి మంత్రి ఇప్పటి రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కవులు, ప్రజాశక్తి సిబ్బంది(ఫైల్‌ఫొటో)

అనంతలో ప్రజాశక్తి ఎడిషన్

ప్రజాశక్తి దినపత్రిక అభివృద్ధి క్రమంలో భాగంగా 2017 ఆగస్టు 7వ తేదీ అనంతపురం జిల్లాలో ఎడిషన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అంతకు మునుపు కర్నూలు ఎడిషన్ కేంద్రంగా అనంతపురం జిల్లా పేజీలు ముద్రణ అయ్యేవి. జిల్లా పాఠకులకు ప్రజాశక్తిని మరింత చేరువ చేయాలన్న ఉద్దేశంతో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఎడిషన్ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. అప్పటి సమాచార శాఖ మంత్రి, ఇప్పటి రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ డా॥గేయానంద్‌తో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, సాహితీవేత్తలు, అభిమానులు, పాఠకుల సమక్షంలో ఎడిషన్‌ను ప్రారంభించారు. అప్పటి నుంచి జిల్లాలోనే ప్రజాశక్తి పత్రిక ముద్రణ అవుతూ పాఠకులకు ఉదయాన్నే చేరుతోంది. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో సైతం ఒక్క రోజు కూడా పత్రిక ముద్రణను ఆపకుండా పాఠకులకు చేరవేసింది.

సీమ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర థామస్ మన్రో

ఆదర్శవంతమైన పాలన అందించిన బ్రిటీష్ దొర

జమిందారీ వ్యవస్థను రద్దు చేసి రైత్వారీ పద్ధతి అమలు

భారత సంస్కృతి పట్ల భక్తి గౌరవాలు

తెలుగు భాష నేర్చుకున్న మహనీయుడు

ప్రజాశక్తి - గుత్తి

సున్నితమైన రాయలసీమ సమస్యలను మాటతో కాక సేవతో పరిష్కారం చేసి చూపిన అతికొద్దిమందిలో సర్ థామస్ మన్రో ఒకరు. పరాయి పాలకుడైనా సీమ ప్రజల నిజ జీవన స్రవంతితో కలిసిపోయి ఉదార స్వభావం చాటుకున్నారు మన్రో. 19వ శతాబ్దం తొలి దశలో నాటి రాయలు కీర్తిని మన్రో మరోసారి తలపించారు. సీమకు ఒక రూపు కూర్చి వ్యథలు తీర్చే ప్రయత్నంలో సీమ ఒడిలోనే తనువు చాలించారు మన్రో.

ప్రజా సేవకు ఎల్లలు, హద్దులు లేవని నిరూపించిన పరిపాలనాదక్షుడు సర్ థామస్ మన్రో. 18, 19 శతాబ్దాల్లో బ్రిటీష్ కంపెనీ పరిపాలనా బాధ్యతలు నిర్వర్తించడానికి భారతదేశానికి వచ్చిన వారిలో మన్రో పేరెన్నికగన్నవాడు. రాయలసీమ ప్రజల బాగోగుల కోసం అంకిత భావంతో సేవలందించి ఆదర్శ పురుషుడయ్యారు. ప్రజలకు ఎంతో ఆత్మీయతతో మహోన్నతమైన సేవలందించి తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులుగా సజీవంగా నిలిచిపోయారు మన్రో.

సర్ థామస్ మన్రో
(ఫైల్ ఫొటో)

1807వ సంవత్సరంలో దత్త మండలాలకు ప్రిన్సిపల్ కలెక్టర్‌గా వచ్చిన మన్రో రాయలసీమలో చెల్లాచెదురుగా ఉన్న తెలుగు ప్రాంతాలను 4 జిల్లాలుగా ఏర్పాటు చేయడంతో పాటు వాటిని విభజించి రాయలసీమ స్వరూపాన్ని తీర్చిదిద్దారు. ఆయన కార్యాలయం ఆనాడు అనంతపురంలో ఉండేది. దత్త మండలాలను 37 తాలూకాలుగా విభజించారు. బళ్లారి, కోడికొండ, సిద్దవటంలలో ఉన్న కలెక్టర్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరించి కోడికొండను బళ్లారి జిల్లాలో కలిపి సిద్దవటంలో ఉన్న కార్యాలయాన్ని కడపకు మార్చి కడప జిల్లాగా రూపొందించారు. అనంతపురం, ధర్మవరం, పెనుకొండ, మడకశిర, హిందూపురం సబ్ డివిజన్లను బళ్లారి ప్రాంతం నుంచి వేరు చేసి అనంతపురంలో ఏర్పాటు చేశారు. అప్పటికే పెద్ద జిల్లాగా ఉన్న కడప జిల్లా నుంచి కంభం, దూపాడు, కోవెలకుంట్ల ప్రాంతాలను వేరు చేసి కర్నూలు జిల్లాగా మార్చారు. కడప జిల్లా నుంచి వాయల్పాడు, మదనపల్లె ప్రాంతాలను ఉత్తర ఆర్కాట్‌లోని మరికొన్ని ప్రాంతాలను కలిపి చిత్తూరు జిల్లాగా ఏర్పాటు చేశారు. జమిందారీ వ్యవస్థను రద్దు చేసి రైతులకు ఉపయోగకరంగా ఉండేందు వీలుగా రైత్వారీ పద్ధతిని ఆయన తన రెవెన్యూ విధానంగా రూపొందించారు. ఇది మన్రో విధానంగా చరిత్ర ప్రసిద్ధికెక్కింది. పంట కాలువలు, బావుల నిర్మాణానికి హితోధికంగా ప్రభుత్వ ధన సాయం అందించారు. బీడు పడ్డ చెరువుల్లో పూడిక తీత పనులు చేపట్టారు. గండ్లు పడ్డ చెరువులకు మరమ్మతులు చేయించారు. అతను ఏ గ్రామనికి వెళ్లినా ఆ గ్రామ ప్రజలలో మొక్కలు నాటించి వనాలు పెంచమనేవాడు. అందుకు ఆయన పారితోషికాలు సైతం ఇచ్చేవాడు.

ఈయన కలెక్టర్‌గా ఉన్నప్పుడు రాయలసీమలోని ప్రజలు కరువు కాటకాలతో తల్లడిల్లిపోతుంటే వారి బాధను చూడలేక ఉన్నతాధికారుల అనుమతి కోసం నిరీక్షించక అన్ని చర్యలు తీసుకున్నారు. సీమలో అస్తవ్యస్తంగా ఉన్న న్యాయ వ్యవస్థతో పాటు పోలీసు యంత్రాంగాన్ని కట్టుదిట్టం చేసి సక్రమ పద్ధతిలో రూపొందించారు. జిల్లా, తాలూకా ప్రాంతాల్లో పాఠశాలలు ఏర్పాటు చేశారు. భారత సంస్కృతి పట్ల మన్రోకి ఎనలేని భక్తి గౌరవాలు ఉండేవి. తెలుగు వారితో సన్నిహిత సంబంధాలు పెంపొందించుకున్న ఆయన తెలుగు రాయడం, చదవడం, మాట్లాడడం నేర్చుకున్నారు. తెలుగు జిల్లాలో పని చేసే ప్రతి బ్రిటీష్ అధికారి తెలుగు భాషని ఖచ్చితంగా నేర్చుకోవాలి అనే నిబంధన సైతం పెట్టారు. ఫలితంగా ప్రజలు తమ బాధలు ఏమి చెబుతున్నారనే విషయం అధికారులకు, అధికారులు ఏం మాట్లాడుతున్నారనే విషయం ప్రజలకు అర్థమయ్యేది. తద్వారా సమస్యలు త్వరగా పరిష్కారమయ్యేవి. పరాయి దేశీయుడైన మన్రో రాయలసీమ రైతులు, ప్రజల కష్టాలను చూసి ఆ కష్టాలు తానే స్వయంగా అనుభవిస్తున్నట్లు ఆయన నిత్యం చలించిపోయేవారు. ఆయన కింద పని చేసే అధికారులు మన్రోపై ఈర్ష్య చెంది మన్రో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడని బ్రిటీష్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న రాయలసీమ వాసులు బ్రిటీష్ ఉన్నతాధికారుల చర్య పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



మన్రో సమాధి

మన్రో నిర్మింపజేసిన గృహం ఒకటి నేటికీ గుత్తి పట్టణంలో ఉంది. ఆయన అధికారిక పర్యటనకు వచ్చిన ప్రతిసారీ అధికారులతో చర్చలు జరిపేవారు. ప్రస్తుతం ఆ విడిది గృహాన్నే మన్రో సత్రంగా పిలుస్తున్నారు. ఇది కూడా కొంత వరకూ శిథిలావస్థకు చేరుకుంది. మహోన్నత వ్యక్తి అయిన సర్ థామస్ మన్రో కర్నూలు జిల్లా పత్తికొండ ప్రాంతంలో పర్యటిస్తున్నప్పుడు 'కలరా' వ్యాధి సోకి బాధపడుతూ తిరుగు ప్రయాణంలో గుత్తి పట్టణానికి రాగా 1827 జూలై 6వ తేదీ గుత్తిలోనే తుది శ్వాస విడిచారు. మరుసటి రోజు అనగా 7వ తేదీ మన్రో పార్థివ దేహాన్ని గుత్తి కోట సమీపంలో సమాధి చేశారు. దీన్ని పునరుద్ధరించక పోవడం వల్ల సగ భాగం శిథిలమైపోయింది. అతని సమాధి వద్దనే ఆ కాలంలో మరణించిన ఆంగ్లేయుల ఉద్యోగుల సమాధులు కూడా ఉన్నాయి. పురావస్తు శాఖ వారు వాటిని స్వాధీనం చేసుకున్నారే కానీ మన్రో సమాధిని పునరుద్ధరించలేకపోయారు. రాయలసీమ ప్రజలకు ఎనలేని సేవలు అందించిన ఆయన(మన్రో) స్మృతికి చిహ్నంగా సమాధిని పునరుద్ధరించాలి. ఆయన సేవలు అందరికీ ఆదర్శ ప్రాయం కావాలి. ఆయన పాలన నేటి పాలకులకు గురుబోధ కావాలి.

ప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

